quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 210 | మంగళవారం, ఏప్రిల్ 23 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే తెలుగు దినపత్రిక www.quicktodaynews.com

## చక్కెర కర్మాగారాలను తెరిపించి

# రైతులను ఆదుకుంటాం

**- బిజెపి ప్రకటించిన పసుపుబోర్డుపై స్పష్టత కరవు**

**- దేవుడిపేరుతో మోసం చేస్తున్న బిజెపి**

**- ఎన్నికల జనజాతర సభల్లో సిఎం రేవంత్ రెడ్డి**

**ఆదిలాబాద్/నిజామాబాద్,క్విక్ టుడే :**

సెప్టెంబర్ 17లోపు చక్కెర పరిశ్రమను పునరుద్ధరిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పసుపు బోర్డు ఏర్పాటుపై మోదీ ఇచ్చిన ప్రకటనలో ఎక్కడా నిజామాబాద్ పేరు లేదన్నారు. నిజామాబాద్‌లోనే బోర్డు ఏర్పాటు అని స్పష్టంగా చెప్పకుండా నోట్ విడుదల చేశారని విమర్శించారు. నిజామాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 'జనజాతర' సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఎన్నికలు అయ్యాక బోర్డును ఎక్కడ ఏర్పాటు చేస్తారో తెలియదన్నారు. 'నిజామాబాద్ అంటే నాకు ప్రత్యేక అభిమానం. అధికారంలోకి రాగానే చక్కెర పరిశ్రమలు పునరుద్ధరణ గురించి ఆలోచించాం. ఇందుకోసం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశాం. కవిత ఎంపీగా ఉన్నప్పుడు ఇక్కడి రైతులను పట్టించుకోలేదు. పసుపు బోర్డు ఏర్పాటుపై బాండు రాసి ఇచ్చి భాజపా ఎంపీ అర్వింద్ మోసం చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ కూటమి తప్పక ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. చక్కెర పరిశ్రమ, పసుపు బోర్డులను జీవన్‌రెడ్డి సాధిస్తారు. దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలి. కానీ, మోదీ దేవుడిని, భక్తిని ఓట్లుగా మార్చుకుంటున్నారు. విపత్కర పరిస్థితుల్లో ఉన్న దేశాన్ని కాపాడాలంటే మళ్లీ కాంగ్రెస్ గెలవాలి'అని రేవంత్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్ లో ఎంపీ అభ్యర్థిగా ఉన్న జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు ఇచ్చారు. నిజామాబాద్ లో పెండింగ్ లో ఉన్న పనులన్నీ చేసే పూచీ తనదే అని హామీ ఇచ్చారు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీని కూడా త్వరలో తెరిపించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. వీలైతే సెప్టెంబరు 17లోపు చక్కెర కర్మాగారాలను తెరిపించే బాధ్యతను కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని చెప్పారు. గతంలో 2014 ఎన్నికల సమయంలో కవిత ఎంపీగా ఎన్నికకాక ముందు వంద రోజుల్లో హామీలన్నీ నెరవేరుస్తామని చెప్పి చేయలేదని అన్నారు. అందుకే చైతన్యవంతం గల నిజామాబాద్ రైతులు కవితను, ఆమె జెండాను 100 మీటర్ల లోతులో పాతిపెట్టి.. 2024 ఎన్నికల్లో పోటీ చేసేందుకు కూడా భయపడే పరిస్థితికి తెచ్చారని అన్నారు. వెనకటికి ఎవడో తాతకు దగ్గు నేర్పినట్లుగా రైతులను మభ్యపెట్టేటట్లుగా స్పైసెస్ బోర్డును పసుపు బోర్డుగా నమ్మబలుకుతున్నారని అన్నారు. నిజామాబాద్ రైతులకు అండగా వారి గళాన్ని పార్లమెంటులో వినిపించడం కోసం జీవన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. రాబోయే రోజుల్లో కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రభుత్వం ఏర్పడుతుందని.. ఆ ప్రభుత్వంలో జీవన్ రెడ్డి వ్యవసాయ మంత్రి అవుతారని రేవంత్ రెడ్డి చెప్పారు. కాంగ్రెస్ అధిష్ఠానాన్ని ఒప్పించి మరీ జీవన్ రెడ్డిని వ్యవసాయ మంత్రిని చేసే బాధ్యత నాదే అని అన్నారు. చక్కెర కర్మాగారాన్ని, పసుపు బోర్డును తెచ్చే సత్తా జీవన్ రెడ్డికి ఉందని అన్నారు. అంతకుముందు ఆదిలాబాద్



మిగతా 2లో...

## లిక్కర్ కేసులో కవితకు

# బిగ్‌షాక్..

**- బెయిల్ పిటిషన్స్ పై విచారణ వాయిదా..!**



**హైదరాబాద్,క్విక్ టుడే :** లిక్కర్ పాలసీ కేసులో అరెస్ట్ అయి ప్రస్తుతం జైలులో ఉన్న ఎమ్మెల్సీ కవితకు మరో బిగ్ షాక్ తగిలింది. లిక్కర్ పాలసీ ఈడీ కేసులో కవిత బెయిల్ పిటిషన్ పై విచారణను కోర్టు రేపటికి వాయిదా వేసింది. ఇరువురి వాదలను విన్న ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు తీర్పును రేపటికి వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది. కాగా, సీబీఐ కేసులో కూడా కవితకు తీవ్ర నిరాశ ఎదురైంది. లిక్కర్ పాలసీ కేసులో భాగంగా ఈడీ అరెస్ట్ లో తనకు బెయిల్ మంజూరు చేయాలంటూ కవిత ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్ విచారణలో భాగంగా కవిత తరపున న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి కోర్టులో తన వాదనలు వినిపించారు. విచారణకు సహకరిస్తున్న కవితను అరెస్ట్ చెయ్యాల్సిన అవసరం లేదని కోర్టులో కవిత తరఫు న్యాయవాది వెల్లడించారు. 'అరుణ్ రామచంద్రన్

మిగతా 2లో...

## పాక్ ఆక్రమిత కశ్మీర్ మాదే..

# ఎవరు ఆందోళన పడొద్దు

**- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్**



**డార్జిలింగ్,క్విక్ టుడే :**

పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్‌లో జరిగిన ర్యాలీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. భారత్‌లో జరుగుతున్న అభివృద్ధిని చూసి పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే) ప్రజలు భారత్‌తో కలిసి జీవించాలని డిమాండ్ చేస్తారని అన్నారు. ఎవరు కూడా ఆందోళన చెందవద్దు.. పీఓకే మాదే, అలాగే ఉంటుందన్నారు. భారతదేశం యొక్క బలం పెరుగుతోంది.. భారతదేశ ప్రతిష్ట ప్రపంచ వ్యాప్తంగా డెవలప్మెంట్ అవుతుందన్నారు. మన ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోంది.. ఇప్పుడు పీఓకేలోని మన సోదరులు, సోదరీమణులు స్వయంగా మనతో కలిసి రావాలని డిమాండ్ చేస్తున్నారని రాజ్ నాత్ సింగ్ వెల్లడించారు. కాగా, పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్‌లో జరిగిన బహిరంగ సభలో కేంద్రమంత్రి రాజ్ సింగ్ సింగ్ ప్రసంగిస్తూ.. పశ్చిమ బెంగాల్‌లో శాంతిభద్రతలు చాలా వరకు క్షీణించాయన్నారు. మీరు ఏదైనా రాష్ట్రాన్ని అభివృద్ధి

మిగతా 2లో...

## రుణమాఫీ చేయకుంటే

# రాజీనామా చేస్తారా

**- సిఎం రేవంత్‌కు హరీష్ రావు సవాల్**



**సంగారెడ్డి,క్విక్ టుడే :** సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు సవాల్ విసిరారు. ఆగస్టు 15 లోపు రూ. 39 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేయకపోతే సీఎం పదవికి రాజీనామా చేస్తావా అని ప్రశ్నించారు. ఇప్పటివరకు రైతుబంధు పూర్తిగా ఇవ్వలేదు కానీ ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తా అంటున్నాడని ఎద్దేవా చేశారు. మీరిచ్చిన ఆరు గ్యారెంటిలే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మీకు భస్మాసురహస్తం అవుతాయని హరీష్ రావు హెచ్చరించారు. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ లో బీఆర్ఎస్ ముఖ్య

మిగతా 2లో...

## అట్టహాసంగా

# 'పద్మ' అవార్డులు

**- పద్మ విభూషణ్ అందుకున్న వెంకయ్య నాయుడు, చిరంజీవి**

**- బంగ్లాదేశ్ సింగర్ రెజ్వానాకు పద్మశ్రీ**

**- 132 మందికి పద్మ అవార్డులు అందజేత**

**న్యూఢిల్లీ,క్విక్ టుడే :** దేశ రాజధాని ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో పద్మశ్రీ పురస్కరాల కార్యక్రమం అట్ట హాసంగా జరిగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.. అవార్డు గ్రహీతులకు పురస్క రాలు అందజేశారు. కళారంగంలో బంగ్లాదేశ్ గాయని రెజ్వానా చౌదరి బన్యాకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పద్మశ్రీని ప్రదానం చేశారు. భజన-గాయకుడు కాలూరామ్ బమానియాకు పద్మశ్రీని అందజేశారు. ఇక వైద్యరం గంలో తేజస్ మధుసూదన్ పటేల్‌కు పద్మభూషణ్, వాణిజ్యం, పరిశ్రమల రంగంలో సీతారాం జిందాల్‌కు పద్మభూషణ్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రదానం చేశారు. ఇక ఈ కార్యక్రమంలో పద్మవిభూషణ్ పురస్కారాన్ని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అందుకున్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది జనవరి 25న ఈ జాబితాను ప్రకటించింది. ఈ ప్రకటనలో భాగంగా ఐదుగురికి పద్మ విభూషణ్ లు, 17 మందికి పద్మభూషణ్ లు, 110 మందికి పద్మశ్రీ అవార్డులను ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన తెలుగు సినీ నటుడు



మిగతా 2లో...

# 24న ఇంటర్ ఫలితాల వెల్లడి

**హైదరాబాద్,క్విక్ టుడే :** ఇంటర్ ఫలితాల కోసం విద్యార్థులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న సమయం వచ్చేసింది. ఈనెల 24వ తేదీన ఉదయం 11 గంటలకు ఇంటర్ ఫలితాలను విడుదల చేయనున్నట్లు తెలంగాణ విద్యాశాఖ

మిగతా 2లో...



# నేడు హనుమత్ జయంతి

**హైదరాబాద్,క్విక్ టుడే :** మంగళవారం హనుమాన్ జయంతిసందర్భంగా హైదరాబాద్ నగరంలో హనుమాన్ జయంతి శోభా యాత్ర నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ క్రమంలోనే ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. వివిధ ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను మళ్లించనున్నారు. రేపు ఉదయం 11:20 గంటలకు ఆంజనేయుని శోభా యాత్ర ప్రారంభం కానుంది. ఈ ఊరేగింపు గౌలిగూడ రామ మందిరం నుంచి ప్రారంభమై.. తాడ్‌బండ్ సికింద్రాబాద్ మీదుగా గౌలిగూడ రామమందిరం, పుత్లిబౌలి క్రాస్ రోడ్, ఆంధ్రాబ్యాంక్ క్రాస్ రోడ్, కోటి, సుల్తాన్ బజార్, రాంకోటి, కాచిగూడ, నారాయణగూడ, చిక్కడపల్లి మీదుగా కొనసాగనుంది.

# మోడీకి ప్రత్యామ్నాయం లేదు..

**బీజేపీ అభ్యర్థి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు**

**హైదరాబాద్,క్విక్ టుడే :** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి కిషన్ రెడ్డి జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు.కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై తన వ్యంగాస్త్రాలతో మాటల దాడికి దిగుతున్నారు. బీజేపీకి ఓటేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. దేశంలో మోడీకి ప్రత్యామ్నాయం లేదని.. ఏ పార్టీ కూడా మోడీకి ప్రత్యామ్నాయం కాదన్నారు. ఏ ఇంట్లో చూసినా.. ఎవరి నోట విన్న ఒక్కటే మాట మోడీ మోడీ అని ఆయన పేర్కొన్నారు. దేశంలో మాఫీయా లేదు.. గుండాయిజం లేదు.. మోడీ వచ్చాక దేశం శాంతియుతంగా ఉందన్నారు.



(మొదటి పేజీ తరువాయి)

## చక్కెర కర్మాగారాలను తెరిపించి

జనజాతర సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. 'త్వరలో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తాం. కొమురం భీం ఆశయ సాధనకు కృషి చేస్తాం. ఇంద్రవెల్లి ప్రాంతంలో స్మృతి వనం నిర్మిస్తాం. కుప్తి ప్రాజెక్టును పూర్తి చేస్తాం.. కడెం ప్రాజెక్టుకు మరమ్మత్తులు చేశాం. తుమ్మడి హట్టి వద్ద ప్రాణహిత నదిపై చేవెళ్ల ప్రాజెక్టు నిర్మిస్తాం. మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నాం. దానికి బాబా సాహెబ్ అంబేడ్కర్ పేరు పెడతాం అని వివరించారు. కాంగ్రెస్ ను పడగొట్టిన, ఓడ గొడితే పేద ప్రజలకు నష్టం. గల్లీలో ఉన్న
కేసీఆర్, ఢిల్లీలో ఉన్న మోదీ మా ప్రభుత్వాన్ని పడగొట్టాలని చూస్తున్నారు. కేసీఆర్ ను మోదీని వంద అడుగుల లోతులో బొందపెట్టాలి, నడి రోడ్డులో ఉరి తీయాలి అన్నారు. వీళ్లిద్దరూ తోడు దొంగలు. వీళ్ళను బండ కేసి కొట్టాలన్నారు. ఆదిలాబాద్ లో ఇక్కడి విద్యార్థుల కోసం యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం. ఆదిలాబాద్ లో సీసీఐ సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేస్తాం. ఆర్టీసీ బస్సులో మహిళకు ఉచిత ప్రయాణం అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ది. ఇప్పటిదాకా రూ.1300 కోట్ల రూపాయలను ఆర్టీసీకి చెల్లించాం. రాజీవ్ ఆరోగ్య శ్రీని కేసీఆర్ రిమ్మ మత్తులో నిర్లక్ష్యం చేశారు. మన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మోదీ కూలగొట్టాలని చూస్తున్నాడు. 40 లక్షల కుటుంబాలకు గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేస్తున్నాం. ప్రతి పేద కుటుంబానికి
200 యూనిట్ల ఉచిత పథకాన్ని చూసి కేసీఆర్, మోదీ కండ్లు మండుతున్నాయి. ఇక్కడి కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోతే ఈ పథకాలు అమలు అవుతాయా ఆలోచించండి' అని రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఒక్కోసారి ఓటమి కూడా గెలుపుకు పునాది వేస్తుందని చెప్పారు సీఎం. తాను 2018 ఎన్నికల్లో ఓడిపోతే మాల్కాజిగిరి నుంచి ఎంపీగా గెలిచి కాంగ్రెస్ అధిష్టానాన్ని అకర్షించి... పీసీసీ చీఫ్, సీఎం అయ్యాయని గుర్తుచేశారు. జీవన్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఓడిపోయారని ఎంపీగా ఆయనకు అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. ప్రభుత్వం ఏర్పాటు అయిన వంద రోజుల్లోనే ఐదు గ్యారంటీలు అమలు చేశామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆరో గ్యారంటీ రుణమాఫీ పథకం చేపట్టేలోపే.. ఎన్నికల కోడ్ వచ్చిందని.. ఎన్నికల కోడ్ ముగియగానే రుణమాఫీ పక్రియ ప్రారంభం అవుతుందని చెప్పారు. ఆగస్టు 15లోపు రైతులకు రుణమాఫీ చేసి తీరుతామని సీఎం హామీ ఇచ్చారు. ఆగస్టు15 లోపు రూ.2లక్షల రుణమాఫీ చేసి రైతుల రుణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు. రైతులు ఎంత పంట పండించిన 500 రూపాయిలు బోనస్ ఇచ్చి ప్రతి గింజ కొంటారని తెలిపారు. ప్రదాని మోడీ ఓటమి భయంతోనే మతాల మధ్య చిచ్చు పెట్టేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు సీఎం రేవంత్ రెడ్డి. హిందువుల ఆస్తులు ముస్లింలకు పెడతామని మోడీ తప్పుడు ప్రచారం చేస్తున్నారనని చెప్పారు. మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలని బిజెపి ప్రయత్నం చేస్తోంది ఆరోపించారు. దేశాన్ని మత సామరస్యానికి చిహ్నంగా ఉండేలా రాజ్యాంగం చేసిందన్నారు సీఎం.

## రుణమాఫీ చేయకుంటా రాజీనామా చేస్తారా

నాయకులతో హరీష్ రావు సమావేశం నిర్వహించారు. రైతురుణమాఫీ, రైతు భరోసా, ధాన్యానికి బోనస్, ఆసరా పెన్షన్ పెంపు, మహిళలకు 2,500 రూపాయల సహాయం, కళ్యాణాలక్ష్మి కి తులం బంగారం, నిరుద్యోగ భృతిపై మాట తప్పినందుకు కాంగ్రెస్ ని ఓడించాలన్నారు హరీష్ రావు. రేవంత్ రెడ్డి అంటే మాటల కోతలు..కాంగ్రెస్ అంటే కరెంట్ కోతలని విమర్శించారు. నాలుగున్నర నెలల్లోనే సీఎం ఏదేదో చేసినట్టు ఓటేయకపోతే పథకాలు బంద్ అవుతాయని బ్లాక్ మెయిల్ చేస్తున్నారని హరీష్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుల ఆత్మహత్యలు మొదల య్యాయన్నారు. కాంగ్రెస్ అంటే కరువు, కరెంట్ కోతలు, మంచినీళ్ల కష్టాలు, అవినీతి అని విమర్శించారు హరీష్ రావు. 2014, 2019 రెండు సార్లు దేశంలో కాంగ్రెస్ కి ప్రతిపక్ష హోదా దక్కలేదని... మీ పాలన వద్దని ప్రజలు అనుకుంటున్నారని చెప్పారు. మెడలో పేగులేసుకుం టా,మానవ బాంబునై పేలుతా, డ్రాయర్ ఊడగొడుతా అంటూ సీఎం పదవికి అర్థం లేకుండా రేవంత్ మాట్లాడుతున్నారని చెప్పారు హరీష్.

## లిక్కర్ కేసులో కవితకు బిగ్‌షాక్..

పిళ్ళై 10 స్టేట్మెంట్స్ ఇచ్చారు. అరుణ్ రామచంద్రన్ పిళ్ళై ను ఈడీ అరెస్ట్ చెయ్యలేదు. కవితకు వ్యతిరేకంగా ఎలాంటి ఆధారాలు లేవు. అనుమనితురాలిగా కూడా లేని కవితను నిందితురాలిగా మార్చారు. 5,6 గంటలు విచారణకు హాజరైన ఒక టెర్రరిస్టు, కరుడుగట్టిన నేరస్థులను ట్రీట్ చేసినట్లు చేశారు. మార్చి 15న చట్టవిరుద్ధంగా కవితను అరెస్ట్ చేశారు. కవిత– కేజ్రీవాల్ లను కలిపి విచారించడంలో ఈడీ విఫలం అయింది. విజయ్ నాయర్ సోషల్ మీడియా హ్యాండ్లర్, ఆయనతో సోషల్ మీడియా అంశం పైనే కవిత భేటి అయ్యింది. బుచ్చిబాబు నాలుగు స్టేట్మెంట్స్ ఇచ్చాడు. ఈడీ అనుకూలంగా స్టేట్మెంట్ ఇచ్చాక ఆయనకు బెయిల్ వచ్చింది. రాఘవ రెడ్డి బీజేపీ నుంచి పొత్తులో ఉన్న పార్టీ నుంచి పోటీలో ఉన్నాడు. బీజేపీకి ఎలాక్టోరల్ బాండ్లను శరత్ రెడ్డి కొనుగోలు చేసి అందించారు. వీళ్ళు ఇచ్చిన స్టేట్మెంట్స్ ఆధారంగా కవితను అరెస్ట్ చేశారు. కవిత ఆధారాలు ధ్వంసం చేశారు అంటున్నారు.. కానీ, ఆవిడ వాడిన ఫోన్లన్నీ ఈడీకి ఇచ్చారు' అని కవిత తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి కోర్టులో తన వాదనలు వినిపించారు. అయితే ఈడీ తరఫున న్యాయవాది జోయబ్ హొస్సేన్ కోర్టులో కవితకు వ్యతిరేకంగా వాదనలు వినిపించారు. లిక్కర్ కేసులో భాగంగా ఈడీ కవితను ఫోన్లు అడిగిన తర్వాత ఆమె ఫోన్లను ఫార్మాట్ చేశారంటూ కోర్టు ముందు వెల్లడించారు. దీంతో ఇరు వర్గాల వాదనలు విన్న రౌస్ అవెన్యూ కోర్టు.. విచారణను రేపటికి వాయిదా వేస్తున్నట్లు తెలిపింది. మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు ఈ పిటిషన్ పై మరోసారి విచారణ చేపట్టనున్నట్లు తెలిపింది. ఇదిలా ఉండగా.. సీబీఐ కేసులో కూడా కవితకు మరో షాక్ తగిలింది. లిక్కర్ కేసులో భాగంగా సీబీఐ అరెస్ట్ లో బెయిల్ కోరుతూ ఎమ్మెల్సీ కవిత కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ లో భాగంగా ఇరువురి న్యాయవాదుల వాదనలు విన్న జడ్జి కావేరి బవేజ తీర్పును మే 2వ తేదీకి వాయిదా వేశారు. కవిత తరఫున ఢిల్లీ కోర్టులో వాదనలు వినిపించిన న్యాయవాది.. 'మహిళగా కవిత పీఎంఎల్ఏ సెక్షన్ 45 ప్రకారం బెయిల్‌కు అర్హురాలు. అరెస్ట్ నుంచి విచారణ వరకు ఎటువంటి మెటీరియల్ లేదు. ఎలాంటి ఆధారాలు లేకుండానే అరెస్ట్ చేశారు. ఈడి కస్టడీలో ఉండగా, సీబీఐ ఎందుకు అరెస్ట్ చేసింది?.. అరెస్ట్ చెయ్యాల్సిన అవసరం లేనప్పటికీ అరెస్టు చేశారు. కవిత బీఆర్ఎస్ పార్టీకి స్టార్ క్యాంపైనర్. చిదంబరం కేసులో తీర్పు కవిత విషయంలో సరిపోతుంది. ఏడేళ్ల లోపల శిక్ష పడే కేసులకు అరెస్ట్ అవసరం లేదు. అరెస్టుకు సరైన కారణాలు లేవు' అంటూ వాదించారు.సీబీఐ తరఫున వాదనలు వినిపించిన న్యాయవాది కవితకు ఎట్టి పరిస్థితుల్లోనూ బెయిల్ ఇవ్వొద్దంటూ కోర్టును కోరారు. 'కవితకు బెయిల్ ఇవ్వొద్దు. కవిత దర్యాప్తును ప్రభావితం చేయగలుగుతారు. కవిత లిక్కర్ కేసులో కీలక వ్యక్తిగా ఉన్నారు' అంటూ కోర్టులో వెల్లడించారు.

## అట్టహాసంగా 'పద్మ' అవార్డులు

కొణిదెల చిరంజీవికి కూడా పద్మవిభూషణ్ అవార్డుకు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోడీ, హోం శాఖ మంత్రి అమిత్ షా, పలువురు కేంద్రమంత్రులు, బీజేపీ ముఖ్య నాయకులు హాజరయ్యారు. పురస్కరాల గ్రహీలను చప్పట్లతో ప్రధాని మోడీ అభినందించారు. పద్మవిభూషణ్ పురస్కారాన్నిమాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అందజేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది జనవరి 25న ఈ జాబితాను ప్రకటించింది. ఈ ప్రకటనలో భాగంగా ఐదుగురికి పద్మ విభూషణ్ లు, 17 మందికి పద్మభూషణ్ లు, 110 మందికి పద్మశ్రీ అవార్డులను ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన తెలుగు సినీ నటుడు కొణిదెల చిరంజీవికి కూడా పద్మవిభూషణ్ అవార్డుకు ఎన్నికయ్యారు. ఈ లిస్ట్ లో మన తెలుగు వారు నారాయణపేటకు చెందిన బుర్ర వీణ వాద్యకారుడు దాసరి కొండప్ప, జనగాంలోని చిందు యక్షగానం రంగస్థల కళాకారుడు గడ్డం సమ్మయ్య లకు పద్మశ్రీలు, అలాగే కళా రంగానికి చెందిన ఎ.వేలు ఆనందాచారి కూడా వారే.

## పాక్ ఆక్రమిత కశ్మీర్ మాదే..

చేయాలనుకుంటే, మొదట అక్కడ శాంతిభద్రతలు, పరిస్థితిని అదుపులోకి తీసుకు రావాలన్నారు. అలాగే, సందేశ్‌ఖాలీలో జరిగిన సంఘటనలను చూస్తుంటే.. బెంగాల్ లో మహిళలకు మమతా బెనర్జీ ప్రభుత్వం భద్రత కల్పించడం లేదు అనే విషయం అర్థం అవుతుందన్నారు. ఇక, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇవాళ సియాచిన్‌కు బయల్దేరి అక్కడి ప్రాంతంలో మోహరించిన సాయుధ బలగాలతో మాట్లాడనున్నారు. అలాగే, పశ్చిమ బెంగాల్‌లో మొత్తం ఏడు దశల్లో ఓటింగ్ జరుగుతుంది. డార్జిలింగ్‌లో ఏప్రిల్ 26వ తేదీన రెండో దశ లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరగనుంది. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనుంది.

## 24న ఇంటర్ ఫలితాల వెల్లడి

వెల్లడించింది. ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ ఫలితాలు ఒకేసారి విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఇదిలా ఉండగా, రాష్ట్రంలో ఇంటర్ పరీక్షలు ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19వ తేదీ వరకు కొనసాగిన విషయం తెలిసిందే. ఫస్టియర్, సెకండియర్‌లో కలిపి మొత్తం 9,80,978 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఈ నెల 10వ తేదీ వరకు మూల్యాంకణం పూర్తి కాగా, ఫలితాలు విడుదల చేసేందుకు సిద్ధమైంది. మార్కుల నమోదు పాటు సాంకేతికంగా ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ముందస్తుగా జాగ్రత్తలు చేపట్టారు. కాగా, విద్యార్థులు రాసిన జవాబపత్రాలను మూడేసి సార్లు పరిశీలించి కోడింగ్, డీకోడింగ్ పక్రియను పూర్తి చేసినట్లు అధికారులు వెల్లడించారు. గత సంవత్సరం మే 9న ఫలితాలను ప్రకటించిన విషయం తెలిసిందే. సారి 15 రోజుల ముందే ఫలితాలను వెల్లడించాలని బోర్డు నిర్ణయించింది. అందుకు మూల్యాంకణం కూడా ఫలితాల ప్రకటన అనంతరం విద్యార్థుల సౌలభ్యం కోసం మార్కుల జాబితాను వివిధ మార్గాల్లో అందుబాటులో ఉంచనున్నట్లు తెలంగాణ ఇంటర్ బోర్డు వెల్లడించింది

## రెండ్రోజులపాటు తేలికపాటి వర్షాలు

**హైదరాబాద్,ఏప్రిల్22:** రాష్ట్రంలో రానున్న రెండ్రోజులపాటు అక్కడక్కడా తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ ఛత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణ, రాయలసీమ మీదుగా కోస్తా తీరం వరకు ఉపరితల ద్రోణి కొనసాగుతున్నట్లు పేర్కొంది. ఇది సముద్రమట్టం నుంచి సగటున 0.9 కిలోమీటర్ల ఎత్తులో కేంద్రీకృతమై ఉన్నట్లు వివరించింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి వర్షాలు కురవొచ్చని అంచనా వేసింది. మరోవైపు రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో ఆదివారం సాధారణ ఉష్ణోగ్రతలే నమోదయ్యాయి. అయితే వచ్చే రెండ్రోజులు సాధారణం కంటే కాస్త ఎక్కువగానే ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని, ఉక్కపోత పెరగొచ్చని వాతావరణ శాఖ తెలిపింది. ఉష్ణోగ్రతల పెరుగుదలకుతోడు రెండు రోజులపాటు వడగాడ్పులు కూడా వీయొచ్చని పేర్కొంది. హాలియా, భానుపురి: ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఆదివారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. అనుముల మండలంతోపాటు హాలియా, సూర్యాపేట పట్టణం, ఆత్మకూర్ (ఎస్) మండలంలో గాలిదుమారంతో కూడిన వర్షం పడింది. ఈదురు గాలులకు హాలియాలో ఎడమ కాల్వ సమీపంలోని శివాలయ ధ్వజస్తంభం విరిగిపోయింది. సూర్యాపేటలోని అంజనాపురి కాలనీ, విద్యానగర్‌తోపాటు పలు వార్డుల్లో చెట్లు విరిగిపడ్డాయి.

## అయోధ్యకు పెరిగిన భక్తుల తాకిడి

**అయోధ్య,ఏప్రిల్22:** అయోధ్యకు భక్తుల తాకిడి విపరీతంగా పెరిగింది. జనవరి 22న ప్రాణప్రతిష్ఠ జరిగినప్పటి నుంచి అయోధ్య రామమందిర నిర్మాణాన్ని సుమారు 1.5 కోట్ల మంది భక్తులు దర్శించుకున్నారు. ఈ విషయాన్ని శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ తెలిపారు. రామ్ లల్లా దర్శనం కోసం ప్రతిరోజూ సుమారు లక్ష మంది భక్తులు ఆలయాన్ని సందర్శిస్తున్నారని తెలిపారు. ఇటీవల శ్రీరామనవమి వేడుకులు అయోధ్య రామమందిరంలో ఘనంగా జరిగాయి. ఆ రోజు దాదాపు 19 గంటల పాటు ఆలయాన్ని తెరచి ఉంచినట్లుగా చంపత్ రాయ్ తెలిపారు. రామ్ లల్లా ప్రాణప్రతిష్ఠ జరిగిన ఆలయంలోని గ్రౌండ్ ఎ÷–లోర్ మాత్రమే పూర్తయ్యింది.. , మొదటి అంతస్తు పనులు కొనసాగుతున్నాయని ఆయన వివరించారు. ఆలయం చుట్టూ 14 అడుగుల వెడల్పుతో ప్రాకారాన్ని నిర్మించనున్నామని, దీనిని ఆలయ పర్కోట అంటారని వివరించారు కాగా జనవరి 22న ప్రధాని నరేంద్ర మోదీ చేతులు మీదుగా బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవాన్ని నిర్వహించారు. జనవరి 23 నుంచి భక్తులను దర్శనాలకు అనుమతించడంతో అయోధ్యకు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. రాముడి దర్శనం చేసుకోవాలనుకునే భక్తులు తప్పనిసరిగా ఆధార్‌కార్డు లాంటి ఏదో ఒక గుర్తింపు పత్రం తీసుకెళ్లాలి. హారతి కార్యక్రమానికి ఉచితంగానే పాస్ ఇస్తారు

## తెలంగాణలో మరో పదిరోజుల్లో ఫలితాలు

**హైదరాబాద్:** తెలంగాణలో పదోతరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలు మరో 10 రోజుల్లో
వెలువడే అవకాశం ఉంది. ఎన్నికల సంఘం నుంచి అనుమతి రావడంతో ఫలితాల వెల్లడికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. టెన్త్ జవాబపత్రాల మూల్యాంకన పక్రియ ఏప్రిల్ 20తో ముగిసింది. ఫలితాలను డీకోడింగ్ చేయడానికి మరో వారంరోజులకు పైగా సమయం పట్టే అవకాశం ఉంది. దీంతో 10 రోజుల్లో ఈ పక్రియ అంతా పూర్తిచేసి ఏప్రిల్ 30న ఫలితాలను వెల్లడించాలని అధికారులు భావిస్తున్నారు. ఒకవేళ ఏప్రిల్ 30న కుదరని పక్షంలో మే 1న పదోతరగతి ఫలితాలను వెల్లడించే అవకాశం ఉంది. ఎన్నికల కోడ్ దృష్ట్యా మంత్రులుకాకుండా విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం వీటిని విడుదల చేయనున్నారు. ఈ ఏడాది మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పదోతరగతి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా 5,08,385 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో 2,57,952 మంది బాలురు కాగా.. 2,50,433 మంది బాలికలు ఉన్నారు. ఏప్రిల్ 3 నుంచి పదోతరగతి జవాబపత్రాల స్పాట్ వాల్యుయేషన్ పక్రియ మొదలైంది.

## అకాల వర్షాలతో పంటలకు నష్టం

### త్వరలోనే పరిహారం చెల్లిస్తామన్న మంత్రి తుమ్మల

**హైదరాబాద్,,ఏప్రిల్22**రాష్ట్రవ్యాప్తంగా గడిచిన రెండు రోజుల్లో కురిసిన అకాల వర్షాలతో 3,120 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రాథమికంగా అంచనా వేసింది. ఈమేరకు ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. వర్షాలతో జరిగిన పంట నష్టంపై అధికారులు సర్వే చేస్తున్నారని, నివేదికలు అందిన వెంటనే నష్టపరిహారం పంపిణీ చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతుల వారీగా సర్వే చేసి తక్షణమే నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు. గత మార్చి నెలలో కురిసిన వడగండ్ల వానలతో జరిగిన పంట నష్టంపై సర్వే పూర్తయిందని, రైతులకు నష్టపరిహారం పంపిణీ చేయటానికి ఎన్నికల సంఘం అనుమతి కోరినట్లు తెలిపారు. ఇంతవరకు అనుమతి రాలేదని, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని... మరోమారు కేంద్ర ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేస్తామని ఒక ప్రకటనలో తెలిపారు

PLOTS FOR SALE



JANAGAON TOWN
SRI SAI RAM VENTURE
జనగామ జిల్లా కేంద్రం.. నర్మెట్ట రోడ్
చదరపు గజం రూ.4500 -6500
99592 02369

PVR CONSTRUCTIONS
HOUSE FOR SALE



INDEPENDENT HOUSE
EAST - 167 SQ. YADS & WEST - 156 SQ. YADS
NEAR JODIMETLA X ROAD, WARANGAL HIGHWAY, HYDERABAD
9885119830
7013672656
8106654775

PLOTS FOR SALE
JANAGAON TOWN
HANUMAKONDA ROAD
78930 45646
96769 74480

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

# ప్రైవేట్ ఆపరేటర్స్, డ్రైవర్ల వ్యవస్థను తిప్పి కొట్టాలి

## - సిఐటియు బ్రాంచ్ కార్యదర్శి వెంకటరత్నం




**పినపాక, ఏప్రిల్ 22, క్విక్ టుడే న్యూస్ :** మణుగూరు:సింగరేణిలో ప్రైవేట్ ఆపరేటర్స్ మరియు డ్రైవర్లను ఉపయోగించుకోవాలని చూస్తున్న యాజమాన్య వైఖరిని సమర్థవంతంగా కార్మిక వర్గం తిప్పి కొట్టాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు బ్రాంచ్ కార్యదర్శి వల్లూరు వెంకటరత్నం హెచ్చరించారు సోమవారం టీవీ ఎమ్ వి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ మణుగూరు ఏరియాలో ప్రశాంతంగా ఉత్పత్తి ఉత్పాదకతలో ముందు వరుసలో ఉన్నటువంటి మణుగూరు,సింగరేణి కార్మిక వర్గంలో అశాంతి సృష్టించి మణుగూరు ఏరియాలో భయాందోళన సృష్టించాలని కొంతమంది అధికారులు ప్రయత్నిస్తున్నారని ఘాటుగా స్పందించారు ఇటువంటి అధికారుల ఆగడాలు పెచ్చు మీరుతున్నాయని హెచ్చరించారు ఇటువంటి అధికారుల స్వలాభం కోసం మణుగూరు ఏరియాని అధ్వఃపాతాళానికి తొక్కాలని అధికారులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు అధికారులు ఆగడాలను సింగరేణి కార్మిక వర్గం పూర్తిస్థాయిలో ఎదిరించాలని కోరారు. భవిష్యత్తులో మణుగూరు ఏరియాను నిర్వీర్యం చేసేందుకే పని చేస్తున్నారని అన్నారు వ్యక్తిగత స్వలాభం కోసం ఒకపక్క పారిశ్రామిక సంబంధాలు , పరోపక్క ప్రజా సంబంధాలను చెడగొట్టాలని ఆ అధికారులు కుట్ర పండుతున్నారని తీవ్రంగా విమర్శించారు. స్థానిక శాసనసభ్యులు కూడా ప్రైవేటీకరణ అంశంపై స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నాయకులు లక్ష్మణరావు, రామ్మూర్తి , నందం ఈశ్వరరావు ,విల్సన్ రాజు, ప్రభాకర్ రావు, వై బుచ్చిరెడ్డి ,బొల్లం రాజు ,బిక్షపతి సుమన్, శ్రీకాంత్ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడకండి అండగా ఉంటాం

## - బాధిత కుటుంబాలను పరామర్శించిన మహమ్మద్ హుస్సేన్



**పినపాక, ఏప్రిల్ 22, క్విక్ టుడే న్యూస్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని అంగరిగూడెం, చొప్పాలా, రేగుళ్ళ, గొల్లగూడెం గ్రామాలలో ఆదివారం సాయంత్రం ఉరుములు గాలి దుమ్ముతో కురిసిన వర్షానికి ఇల్లులపై కప్పులు చెట్లు కూలిపోవడంతో అక్కడి ప్రజలు నిరాశరులయ్యారు. అదేవిధంగా పెద్ద పెద్ద పిడుగులు పడడంతో గోగు రాంబాబు అనే రైతుకు చెందిన రెండు ఎడ్లు మృత్యువాత పడ్డాయి. బాధ్యత కుటుంబాలను కరకపోవడం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్డి సయ్యద్ హుస్సేన్ మండల నాయకులు వెళ్లి పరమర్శించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు కూలిపోయిన వారికి పక్క ఇల్లు నిర్మించి ఇస్తామని, ధైర్యాన్ని కోల్పోద్దని ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం పేదల పక్షా న అండగా నిలుస్తుందని అన్నారు. అలాగే ఇలాంటి విపత్తులు సంభవించినప్పుడు ఎవరు అధైర్య పడొద్దు అని వారికి జరిగిన నష్టాన్ని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా చూస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎర్ర సురేష్ , భూక్య అర్జున్ , భూక్య రామదాసు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 24న తెలంగాణ ఇంటర్ ఫలితాలు

**పినపాక, ఏప్రిల్ 22, క్విక్ టుడే న్యూస్ :**
పరీక్ష ఫలితాల కోసం ఇంటర్ విద్యార్థులు ఎదురుచూస్తున్నారు. పాసైతమా.. ఫెల్ అయితమా అనే భయంతో విద్యార్థులు.. ఫలితాలను ఎప్పుడు ప్రకటిస్తారని చూస్తుండగా.. ఫలితాలను వెల్లడించడం చేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. తెలంగాణ ఇంటర్ బోర్డు. ఏప్రిల్ 24వ తేదీన ఇంటర్ ఫలితాలను ప్రకటించనున్నట్లు స్పష్టం చేసింది. ఇంటర్ మొదటి, రెండో సంవత్సరం పరీక్ష ఫలితాలను ఉదయం 11 గంటలకు వెల్లడించనున్నట్లు తెలిపింది. ఆరోజు విద్యార్థులు తమ ఫలితాలను బోర్డు అధికారిక వెబ్‌సైట్ tsbie.cgg.gov.in లో చూసుకోవచ్చని తెలిపింది. కాగా, రాష్ట్రంలో ఫిబ్రవరి 28 నుంచి మార్చి 18వ వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు 9 లక్షలకు పైగా మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో 4,78,527 మంది ఫస్టియర్ విద్యార్థులు పరీక్షలు రాయగా.. 4,43,993 మంది సెకండియర్ విద్యార్థులు పరీక్షలు రాశారు.

# ఘనంగా న్యూడెమోక్రసీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

## - పోరాడే వానిదే ఎర్రజెండా జక్కం కొండలరావు



**పినపాక, ఏప్రిల్ 22, క్విక్ టుడే న్యూస్ :** పోరాడేవానిదే ఎర్రజెండా అని శ్రమజీవుల ఐక్యతకై పాటు పడడమే కాకుండా చెమట చుక్క శక్తిని ప్రపంచానికి చాటిచెప్పిన ఘన చరిత్ర విప్లవ పార్టీలదని అరుణోదయ కళాకారుడు జక్కం కొండలరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కామ్రేడ్ లెనిన్ 154వ జయంతిని పురస్కరించుకుని మణుగూరు ఐ ఎఫ్ టి యు కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ 54వ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా వాడవాడలా ఎర్రజెండా రెపరెపలాడాలని అన్నారు, దున్నేవాడికే భూమి కావాలని పీడిత తాడిత ప్రజా సమస్యల విముక్తి కోసం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నిరంతరం ప్రజా ఉద్యమాలను నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా ఆయన బృందం పాటలు పాడుతూ అమరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, పి ఓ డబ్ల్యు డివిజన్ నాయకురాలు పెదగొని ఆదిలక్ష్మి, కొడెం రాధ, కణతాల ధనలక్ష్మి, యన్ నారాయణ, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా నాయకులు సాధన పల్లి రవి, మోటారు వర్కర్స్ యూనియన్ నాయకులు మిడిదొడ్ల భద్రయ్య , సింగరేణి ఓబి వర్కర్స్ యూనియన్ నాయకులు పెనుగొండ నాగార్జున ఎండి అన్వర్, ఆర్టీసీ హైర్ బస్సు డ్రైవర్ల సంఘం నాయకులు మిడిదొడ్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పీకే ఓసి లో ప్రైవేటు డ్రైవర్ల నియామకం ఉపసంహరించుకోవాలి

## సామూహిక నిరసన తెలిపిన ఆపరేటర్లు అధికారులకు వినతి పత్రాలు అందజేత



**పినపాక, ఏప్రిల్ 22, క్విక్ టుడే న్యూస్ :** సింగరేణి పీకే ఓసీలో ప్రైవేటు వాహన డ్రైవర్ల నియామక ప్రతిపాదన విరమించుకోవాలని సోమవారం ఉదయం పీకే ఓసి సెక్షన్-2 లో ఆపరేటర్లు సామూహిక నిరసన తెలిపారు, అనంతరం పీకే ఓసి అధికారులు ప్రాజెక్ట్ మేనేజర్ దండమూడి రాంబాబు, గని మేనేజర్ కె సురేష్ కుమార్, సీనియర్ పిఓ ఎండి మదార్ సాహెబ్ లకు వినతి పత్రాలు అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడారు, పీకే ఓసి లో ఆపరేటర్లతో పాటు ఓసి గనుల ఉత్పత్తిలో ప్రధాన పాత్ర పోషించే భారీ యంత్రాలు నడిపేందుకు పొరుగు సేవలు, ప్రైవేటు (ఈపి ఆపరేటర్లకు పోటీగా) కాంట్రాక్ట్ వాహన డ్రైవర్లు వస్తున్నారని ప్రతిపాదనలు దాదాపు సిద్ధమయ్యాయని తెలిసింది , సింగరేణి సిఎండి ఎన్ బలరాం సంతకం పెట్టిన మరుక్షణం పీకే ఓసీలో అమలుకు సిద్ధమని గత యాజమాన్య ప్రైవేటీకరణ విజయాల అనుభవంతో మణుగూరు పీకే ఓసి లోనే ప్రయోగాత్మకంగా ప్రారంభించాలని, దీని కార్యాచరణకు శ్రీకారం కూడా చుట్టారనీ ప్రచారంతోపాటు వివిధ పత్రికల్లో వార్తలు కూడా వచ్చాయన్నారు. వస్తున్నాయన్నారు, ఏరియా జిఎం ఈ విషయాన్ని ధ్రువీకరించారన్నారు, గత సంవత్సరం 70 మిలియన్ టన్నుల వార్షిక నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంలో ఈ పీ ఆపరేటర్ల పాత్ర యాజమాన్యానికి తెలియంది కాదని, లక్ష్య సాధనలో యాజమాన్యం విజ్ఞప్తి మేరకు ఆపరేటర్లకు ఇబ్బంది కలిగినప్పటికిని రాత్రి బదిలీలలో సైతం లంచ్ కంటిన్యూ చేసి బొగ్గు మరియు మట్టి (ఓబీ) వెలికితీతలో శక్తి మేరకు సహకారం అందించారని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆపరేటర్లు మేకల ఈశ్వర్, వత్సవాయి కృష్ణంరాజు, ఎస్ గట్టయ్య, కోడి రెక్కల శ్రీనివాస్,మహి వికేందర్, గూగులోత్ దశరథ్, జానకి ప్రసాద్, ఎస్ కుమారస్వామి, బర్ల గోపి, జాన్ అబ్రహం, ఈ యాకయ్య, ఎం చేరాలు, రమేష్,రవి,హనుమాన్ బాబు భూక్య రమేష్ ,వేణు యాదవ్, తదితరులు రాజకీయాలకతీతంగా పెద్ద ఎత్తున ఆపరేటర్లు పాల్గొన్నారు,

# తునికాకు కట్టకు మద్దతు ధర రూ. 5 ఇవ్వాలి

## - సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్




**చర్ల (భద్రాద్రి కొత్తగూడెం), క్విక్ టు డే న్యూస్ :** ఆదివాసీలకు సెకండ్ క్రాఫ్ గా ఉన్న తునికాకు కోతలు త్వరగా ప్రారంభించి తునికాకు కట్టకు మద్దతు ధర కల్పించి ఆదివాసీలను ఆదుకోవాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సోమవారం చర్ల సిపిఎం కార్యాలయంలో కారం నరేష్ అధ్యక్షతన జరిగిన అత్యవసర సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండు వేసవిలో తునికాకు సేకరణ చేసే ఆదివాసీల కు పాదరక్షలు వడదెబ్బ తలగకుండా గ్లూకోజ్ వంటి పానీయాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. సరిహద్దు చత్తీస్గడ్లో తనికాకు సేకరణకు వెళ్లే నిరుపేదలకు పాదరక్షకులు ఇస్తూ ఉంటే తెలంగాణ ప్రభుత్వం ఆది నుండి కూడా తునికాకు సేకరణ చేసే ఆదివాసీలకు ఎటువంటి సౌకర్యాలు కల్పించలేదని ఆయన మండిపడ్డారు. చర్ల అటవీ రేంజ్ కు 28 లక్షల స్టాండర్డ్ బ్యాగులు తునికాకు సేకరణ లక్ష్యంగా గలదు ప్రతి ఆదివాసి చేసిన తునికాకు సేకరణ 50 ఆకుల కట్టకు రూపాయలు ఐదు కనీస మద్దతు కల్పించాలని ఆయన సూచించారు. ప్రతి స్టాండర్డ్ బ్యాగ్ కు పదివేల ఆకులు చొప్పున భర్తీ చేయడం జరుగుతుందని బ్యాంకు ఎకౌంటు నెంబర్లు తీసుకునే సమయంలో జాగ్రత్త వహించాలని, జాగ్రత్త లేకుండా ఎకౌంట్ నెంబర్ లు రాయడం వలన బోనస్ డబ్బులు ఎకౌంట్లో జమ అయ్యేటప్పుడు నానా అవస్థలు గురికావాల్సి వస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బ్రహ్మచారి చర్ల మండల కార్యదర్శి మచ్చ రామారావు సిపిఎం పార్టీ చర్ల మండల కమిటీ సభ్యులు పొడుపుగంటి సమ్మక్క శ్యామల వెంకట్ దొడ్డి హరినాగవర్మ పామర్రు బాలాజీ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పీడిత ప్రజల విముక్తి కి సిపిఐ (ఎం-ఎల్) చారిత్రక అవసరం

## సిపిఐ (ఎమ్ ఎల్ ) 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎర్రజెండా ఆవిష్కరణ



**నల్లగొండజిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 22.(క్విక్ టుడే ) :** మార్క్సిస్టు మహా ఉపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ 154వ జయంతి , సిపిఐ (ఎం-ఎల్) 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నల్లగొండ పట్టణంలోని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యాలయం శ్రామిక భవన్ లో ఎర్రజెండా ఎగురవేసి అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇందూరు సాగర్,జిల్లా నాయకులు బొమ్మిడి నగేష్ లు మాట్లాడుతూ,1969, ఏప్రిల్ 22న సీపీఐ, సీపీఎం పార్టీలు అనుసరించిన రివిజనిస్ట్,నయా రివిజనిస్ట్ విధానాలను తిరస్కరించి చంద్ర పుల్లారెడ్డి, చారు మజుందార్,తరిమేల నాగిరెడ్డి, దేవులపల్లి ల నాయకత్వం లో సీపీఐ ఎం-ఎల్ పార్టీని స్థాపించారని అన్నారు.పిడుతుల పక్షాన నిలబడి,దొరలు,పటేల్,భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసినదని అన్నారు. జీతగాళ్ల సమ్మె,కూలిరేట్ల పెంపు,సారా వ్యతిరేక పోరాటాలు జరిగాయని, భూ పోరాటాల ద్వారా లక్షల ఎకరాల భూముల ను ప్రజలకు పంచిపెట్టిందని,పోడును గొట్టి గ్రామాలను నిర్మించిందని అన్నారు,ఈ క్రమంలో అనేక మంది విప్లవకారులు పీడిత ప్రజలకోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేశాలరని తెలిపారు, దేశంలో పీడిత ప్రజల విముక్తి సీపీఐ ఎం-ఎల్ ద్వారానే సాధ్యం అవుతుందని అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు అవస్థలు పడుతున్నారని ఆయన అన్నారు. శ్రమకు తగిన ఫలితం రావాలని, ప్రజల మౌలిక సమస్యల పరిష్కరించబడాలని, ఒక మనిషి మరొక మనిషి దోపిడీ చేయని వ్యవస్థ కావాలని న్యూ డెమోక్రసీ పోరాడుతుందని ఆయన తెలిపారు. మార్క్సిస్టు మహాపాధ్యాయులు లెనిన్ జన్మదినం పార్టీ పుట్టినరోజుగా నిర్వహించుకుంటున్నామని, ఆయన వివరించారు. భారతదేశం ప్రపంచంలోని 191 దేశాల జాబితాలో ఆకలిలో 107వ పర్యావరణంలో 108వ పత్రిక స్వేచ్ఛలో 150 స్థానంలో ఉన్నదని యుఎన్ డి పి వెల్లడించిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వి చారి,ఐ ఎఫ్ టీ యూ జిల్లా,పట్టణ నాయకులు రావుల వీరేశ్,దాసరి నర్సింహ,జానపాటి శంకర్,బొమ్మపాల అశోక్, కత్తుల లింగుస్వామి, మాగి క్రాంతి కుమార్, మహేష్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎల్ టికెట్స్ బ్లాక్ లో అమ్ముకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి

## పి.వై.ఎల్ రాష్ట్ర కమిటీ సభ్యులు కోర్సా రామకృష్ణ డిమాండ్




**ములకలపల్లి, క్విక్ టుడే న్యూస్ :** ములకలపల్లి మండలంలో ప్రగతిశీల యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఐపీఎల్ క్రికెట్ టికెట్స్ అమ్ముకుంటున్న హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ బోర్డ్ హెచ్.సీ.ఏ,సన్ రైజర్స్ యాజమాన్యాలపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని,హెచ్.సీ.ఏ బోర్డ్ అవినీతి అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీ నియమించి విచారణ జరపాలని,ప్రగతిశీల యువజన సంఘం పి.వై.ఎల్ రాష్ట్ర కమిటీ సభ్యులు కోర్సా రామకృష్ణ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.హెచ్ సి ఎ,సన్ రైజర్స్ యాజమాన్యులపై చర్యలు తీసుకోవాలని పత్రికా ప్రకటన చేస్తూ.ఈ సందర్భంగా వివరిస్తూ హైదరాబాద్ లోని ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగే ఐపీఎల్ మ్యాచ్ లకు సంబంధించిన టికెట్ల విక్రయాల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని.ఉప్పల్ స్టేడియంలో ఈ నెల 25 న సన్ రైజర్స్ హైదరాబాద్ ఎస్ ఆర్ హెచ్ - రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఆర్ సి బి జట్ల మధ్య ఐపీఎల్ మ్యాచ్ జరగాల్సి ఉందని,ఈ మ్యాచ్ కు సంబంధించిన టికెట్లను శుక్రవారం విక్రయానికి పెట్టారని.అయితే టికెట్లను పేటిఎంలో అమ్మకానికి పెట్టిన క్షణాల్లోనే టికెట్లను అమ్ముడు పోయాయంటూ బోర్డ్ ప్రకటించారని అనడం హాస్యాస్పదం అన్నారు.దాదాపు 36 వేలకు పైగా టికెట్లను అమ్మకానికి పెట్టిన అరగంట గంటలోపే ఏవిధంగా అమ్ముడుపోతాయో హెచ్.సీ.ఏ,సన్ రైజర్స్ యాజమాన్యాలు క్రీడా అభిమానులకు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.ఇంతకుముందు ఉప్పల్ వేదికగా ముంబై,చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ల సందర్భంగా కూడా ఇలాంటి పరిస్థితే ఎదురైందని ఆరోపించారు.అమ్మకాలు ప్రారంభించిన కొన్ని క్షణాల్లోనే టికెట్లను అమ్ముడు పోయాయని నిర్వాహకులు చేసిన ప్రకటన పూర్తి అర్థ రహితమని,హెచ్.సీ.ఏ,సన్ రైజర్స్ యాజమాన్యాలు టికెట్లను బ్లాక్ లో అమ్ముకుంటున్నారని ధ్వజమెత్తారు.కాగా,ఐపీఎల్ టికెట్ల విక్రయానికి సంబంధించిన ఐపిఎల్ ఫ్రాంచైజీ సన్ రైజర్స్ తో పాటు హైదరాబాద్ క్రికెట్ సంఘం ప్రతినిధులు వ్యవహరిస్తున్న తీరుపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయన్నారు.ఏ నగరంలో లేని విధంగా ఒక్క హైదరాబాద్ లోనే ఇలాంటి పరిస్థితి ఉందని,ఐపీఎల్ కు ఆతిథ్యం ఇస్తున్న ఇతర వేదికల్లో టికెట్ల అమ్మకాల్లో పారదర్శకత కనిపిస్తుందని.హైదరాబాద్లో ఏ మ్యాచ్ జరిగినా టికెట్లను బ్లాక్లో అమ్ముకోవడం కార్పొరేట్ వ్యాపారంగా మారిందని, ఎన్ని పాలక కమిటీలు మారినా పరిస్థితుల్లో ఎలాంటి మార్పులు రాలేదని వారు ధ్వజమెత్తారు.స్టేడియం ముందు పోలీసులు చూస్తుండగానే వందల రూపాయల టికెట్ ధరను వేలల్లో అమ్ముకుంటున్నారని.హెచ్.సీ.ఏ బోర్డ్,సన్ రైజర్స్ యాజమాన్యాల వికృత వ్యాపార క్రీడలో క్రీడా అభిమానులు నష్టపోతున్నారని అన్నారు. తక్షణమే బోర్డ్ టికెట్లకు సంబంధించిన వివరాలను పబ్లిక్ డొమైన్లో పొందుపరచాలని, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా వ్యాపారంపై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని,ప్రభుత్వం జోక్యం చేసుకుని,టికెట్ల అక్రమ దందాపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

# ప్రజాసేవకుడు జహంగీర్ ను గెలిపించండి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 22. (క్విక్ టుడే )** భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థి గత 30 సంవత్సరాలుగా నిస్వార్థంగా ప్రజాసేవకు అంకితమై పనిచేస్తున్న ప్రజా సేవకుడు జహంగీర్ ను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ గంజి మురళీధర్ కోరారు. సోమవారం కట్టంగూర్ మండలం పరడ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు . సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి, టిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు ఏనాడు ప్రజల కష్టసుఖాల కోసం సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయలేదన్నారు. కేవలం డబ్బులు ఖర్చు పెట్టి ఎన్నికల్లో గెలిచి పదవిని అడ్డం పెట్టుకొని వ్యాపారాలు చేసుకునేటువంటి దోపిడి పార్టీల అభ్యర్థులను ఓడించాలని కోరారు. నియోజకవర్గంలో పరిశ్రమలు లేకపోవడంతో యువతకు ఉపాధి అవకాశాలు లేవన్నారు. బూర్జువ పార్టీల నుంచి ఎన్నికైన ఎంపీలు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రజల ప్రజల కష్టసుఖాలు పట్టించుకోవడం లేదన్నారు. ఇలాంటి వారిని ఓడించి ప్రజా సేవకుడు జహంగీర్ ను గెలిపించి చరిత్ర సృష్టించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పరడ నుండి నార్కట్పల్లి వయా లింగోటం మీదుగా తారు రోడ్డు నిర్మాణం చేయాలని, పరడ నుండి కల్మేర వరకు గుంతల మయంగా మారిన రోడ్డును మరమ్మత్తులు చేపట్టాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, కట్టంగూర్ జోన్ కన్వీనర్ కట్ట బక్కయ్య, మండల కమిటీ సభ్యులు జాల రమేష్, కొండూరు సత్తయ్య, శాఖ సభ్యులు చెడిపెల్లి అయ్యన్న, కాసర్ల బిక్షం రెడ్డి, కస్పరాజు పిచ్చయ్య, మాంద్ర లింగయ్య, రాములు కోనేటి తమ్మయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తడాఖా చూపిద్దాం





## మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం సన్నాహక సమావేశంలో నేతలు

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, క్విక్ టుడే న్యూస్ :** మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం నందు నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ నాయకుల సన్నాహక సమావేశంలో మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 24న జరిగే మల్కాజ్గిరి ఎం.పి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొనబోతున్నందున ఈ నామినేషన్ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ... మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ నాయకత్వం లోని బీఆర్ఎస్ ప్రభుత్వం నెంబర్ వన్ పరిపాలన అందించారన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అన్నారు అవి ఎక్కడికిపోయినాయో తెలవదుని ఏద్దేవా చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మన బీఆర్ఎస్ పార్టీ తడాఖా చూపిద్దాం. మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులే ఉన్నారని కాబట్టి అందరం సమిష్టిగా కలిసి కాంగ్రెస్, బిజెపి పార్టీని ఓడగొట్టి బంపర్ మెజారిటీ తో గులాబీ జెండా ఎగరేద్దామని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. మేడ్చల్ మల్కాజ్గిరి బీ ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గౌరవ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మాట్లాడుతూ... ఆమలు కానీ ఆరు గ్యారెంటీలు ఇచ్చి ప్రజలను కాంగ్రెస్ మోసం స్తుందన్నారు.మహిళలయువతకు స్కూటీ ఇస్తా అన్నారు అవి ఎక్కడికిపోయినావ్ ఎవరికీ తెలియదు. రైతు బందుకు రాంరాం, కళ్యాణలక్ష్మి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని మోసం చేశారు. మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ....కొడంగల్ లో తన్నితే మల్కాజ్ గిరి వచ్చి ఎంపీ అయ్యిండు మన మల్కాజ్గిరి ప్రజలకు కొరకు ఒక్క సారైనా పార్లమెంట్లో గొంతెత్తాడా అని ప్రశ్నించారు.. మళ్ళీ ఈ సారి కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ఎక్కడి నుంచో వచ్చి మల్కాజిగిరిలో పోటీ చేస్తున్నారు వారికి కర్రు కాల్చి వాత పెట్టాలని మల్కాజిగిరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బీజేపి అభ్యర్థి ఈటెల రాజేందర్ హుజురాబాద్,గజ్వేల్ లో తరిమెతే మల్కాజిగిరిలో వచ్చి పడ్డడు. హుజురాబాద్ గజ్వేల్ లో చెల్లిని రూపాయి మల్కాజిగిరిలో చెల్లుతుందా.. నేను ఇక్కడే మీ మధ్యనే ఉంటా నన్ను ఒక్కసారి ఆశీర్వదించండని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్లు,వైస్ చైర్మన్లు,మున్సిపల్ చైర్మన్లు,మున్సిపల్ వైస్ చైర్మన్లు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, ఉద్యమకారులు,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో యాసంగి ధాన్యం కొనుగోలు

## నల్లగొండ జిల్లాలో రూ.213 కోట్లు రైతుల ఖాతాలో జమ పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 22. (క్విక్ టుడే ) :** నల్గొండ జిల్లాలో రికార్డు స్థాయిలో యాసంగి దాన్యాన్ని కొనుగోలు చేయటమే కాకుండా 213 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం పట్ల రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్ జిల్లా కలెక్టర్, రెవెన్యూ అదనపు కలెక్టర్, జిల్లా అధికారులను అభినందించారు. 2023-24 యాసంగి ధాన్యం సేకరణ పై సోమవారం హైదరాబాద్ నుండి ఆయన అన్ని జిల్లాల పౌరసరఫరాల శాఖ అధికారులు,వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 2022-23 యాసంగి ధాన్యానికి సంబంధించి గత సంవత్సరం ఏప్రిల్ 20 నాటికి నల్గొండ జిల్లాలో 78,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి కేవలం 7 కోట్ల రూపాయలు చెల్లింపులు చేశారని, ఈ సంవత్సరం యాసంగి ధాన్యం కొనుగోలులో భాగంగా ఇప్పటివరకూ రెండు లక్షల 4000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడమే కాకుండా, 213 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం అభినందనీయమని అన్నారు. రాబోయే రోజులలో సైతం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని,సీజన్ చివరి వరకు ఇదే ఉత్సాహాన్ని కొనసాగించాలని ఆయన సూచించారు. నల్గొండ జిల్లాలో 2023 -24 యాసంగి ధాన్యం కొనుగోలు పై జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు పౌరసరఫరాల శాఖ కమిషనర్ కు వివరిస్తూ ఆదివారం కురిసిన వర్షానికి నల్గొండ జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు కలగలేదని, ప్రత్యేకించి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో దాన్యం తడవలేదని, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన,రెవెన్యూ అదనపు కలెక్టర్ ల పర్యవేక్షణ మేరకు సంబంధిత శాఖల అధికారుల సహకారంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సరిపోయినన్ని టార్పాలిన్లు, ఇతర ఏర్పాట్లు చేయటం వల్ల



వర్షానికి ధాన్యం తడవకుండా రక్షించుకోగలిగామని తెలిపారు. యాసంగి ధాన్యం కొనుగోలులో భాగంగా నల్గొండ జిల్లాలో ఏ రోజు కొన్న దాన్యాన్ని ఆరోజే మిల్లులకు తరలిస్తున్నామని, ఇందుకుగాను జిల్లా వ్యాప్తంగా 500 లారీలను ఏర్పాటు చేసి ఎప్పటి ధాన్యం అప్పుడే మిల్లులకు పంపిస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో ఏపీఎంలు, మానిటరింగ్ అధికారులతో పాటు, తహసిల్దారులు ధాన్యం కొనుగోళ్లను పర్యవేస్తున్నారని, డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు ఎలాంటి సమస్యలు రాకుండా పర్యవేక్షణ చేస్తున్నారని, జిల్లా స్థాయిలో జిల్లా పౌరసరఫరాల అధికారి ,కో-ఆపరేటివ్ అధికారి, డిఆర్డిఓ, జిల్లా వ్యవసాయ అధికారి, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు.యాసంగి ధాన్యం కొనుగోలు పై ప్రతిరోజు జిల్లా కలెక్టర్,రెవెన్యూ అదనపు కలెక్టర్ ఇచ్చే సూచనలు, ఆదేశాలను తూ.చా తప్పకుండా పాటిస్తూ ధాన్యం కొనుగోలు లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నట్లు వెల్లడించారు. రైస్ మిల్లుల వద్ద ఎలాంటి అన్లోడింగ్ సమస్య లేదని, ఎప్పటి దాన్యాన్ని అప్పుడే మిల్లర్లు అన్లోడ్ చేసుకునే విధంగా జిల్లా కలెక్టర్ మిల్లర్లతో తరచూ సమావేశాలు నిర్వహించి సూచనలు ఇవ్వడం జరిగిందని ఆయన వెల్లడించారు. రైస్ మిల్లర్లతో డిప్యూటీ తహసిల్దారులు, వ్యవసాయ అధికారుల సమన్వయంతో సమస్యలు లేకుండా పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా నుండి జిల్లా పౌర సరఫరాల మేనేజర్ నాగేశ్వరరావు, జిల్లా కోపరేటివ్ అధికారి కిరణ్ కుమార్ ,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ ,డిఆర్డిఓ నాగిరెడ్డి తదితరులు హాజరయ్యారు.

# లోక్ సభ ఎన్నికల్లో సూక్ష్మ పరిశీలకులది కీలక బాధ్యత

## జిల్లా ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రవణ్



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 22. (క్విక్ టుడే) :** లోక సభ ఎన్నికలలో సూక్ష్మ పరిశీలది కీలక బాధ్యత అని జిల్లా ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి ,జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రవణ్ అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ ఆడిటోరియం హాలులో సూక్ష్మ పరిశీలకు ఇచ్చిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మొదటి విడత శిక్షణ కార్యక్రమంలో భాగంగా 374 మంది సూక్ష్మ పరిశీలకులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన పర్యవేక్షణలో కేంద్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనల ప్రకారం సూక్ష్మ పరిశీలకులు ఎన్నికలలో పాటించవలసిన నియమ నిబంధనలను ఆయన తెలిపారు. ముఖ్యంగా సూక్ష్మ పరిశీలకులు ఎన్నికల పరిశీలకుల స్థానంలో పనిచేయవలసి ఉంటుందని, ఎన్నికల పోలింగ్ పూర్తి అయ్యేవరకు పరిశీలకులు పూర్తి అప్రమత్తంగా ఉంటూ పోలింగ్ కేంద్రంలో కనీస సౌకర్యాలు కల్పించింది లేనిది పరిశీలించాలని, మాక్ పోలింగ్, రహస్య ఓటింగ్ విధానంలో పోలింగ్ ప్రక్రియ జరుగుతున్నది లేనిది పరిశీలించాలని తెలిపారు. అంతేకాక కేంద్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు పోలింగ్ పార్టీ పోలింగ్ ప్రక్రియను నిర్వహిస్తున్నది లేనిది గమనించాలని, పోలింగ్ రోజున ఎన్నికల పరిశీలకులకు చెక్ లిస్ట్ లో అన్ని వివరాలు రిపోర్ట్ చేయాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ శాఖ జెడి తో పాటు, ఎల్డీఎం శ్రామిక్ హాజరుకాగా, మాస్టర్ ట్రైనర్ బాలు సూక్ష్మ పరిశీలకు శిక్షణను ఇచ్చారు. తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

# పోలీస్ కుటుంబాలకు ఆర్థిక భరోసా

## గుండెపోటుతో మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి భద్రతా చెక్కు అందజేత



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 22. (క్విక్ టుడే) :**
జిల్లా పోలీసు కార్యాలయంలో ఏ.హెచ్. టి.యు విభాగంలో విధులు నిర్వర్తిస్తూ గుండె పోటు తో మరణించిన పి సి ఎస్ కే . నజీర్ సతీమణి సయ్యద్ సనా సమీరన్ కి భద్రతా పార్ట్ ఫైనల్ కింద 8,00,000/- రూపాయల చెక్కు అందజేసి కుటుంబ సభ్యులను యస్.పి చందన దీప్తి పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చనిపోయిన పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని, ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల లబ్ది సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామని అన్నారు. చనిపోయిన పోలీస్ కుటుంబాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ సబిత,జూనియర్ అసిస్టెంట్ ప్రమోద, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పోస్టల బ్యాలెట్ గడవు 26 వరకు పొడిగింపు

## రాష్ట్ర ఎన్నికల అధికారి మీన వెల్లడి

**అమరావతి,ఏప్రిల్22:** ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు వారి పోస్టల్ బ్యాలెట్ ఫారమ్ నెంబరు 12ను సమర్పించే తేదీని ఈ నెల 26 వరకు పొడిగించినట్లు సిఇఒ ముఖేష్కుమార్ మీనా తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 22 వరకు పోస్టల్ బ్యాలెట్ సమర్పించేందుకు చివరి తేదీ అనే ప్రచారంతో ఉద్యోగుల్లో ఆందోళన మొదలైంది. ఇప్పటి వరకు చాలా మందికి పోస్టల్ బ్యాలెట్లు అందక పోవడం, ఏ జిల్లాలో ఓటు వేయాలో లేదా ఏ నియోజకవర్గంలో సమర్పించాలో తెలియక చాలా మంది ఉద్యోగుల్లో అయోమయం నెలకొంది. ఈ నేపథ్యంలో సిఇఒ ఈ విషయంపై స్పష్టతనిచ్చారు. ఉద్యోగులు ఎక్కడ పనిచేస్తుంటే అక్కడే ఫారం-12ను పూర్తి చేసి, అక్కడే సమర్పించాల్సి ఉంటుంది. ఇతర జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులు తమ ఫస్ట్ సెంట్రల్ ఎక్స్ఛేంజ్ను ఈ నెల 28న సచివాలయంలో సమర్పించాల్సి ఉంటుంది. ఎక్స్ఛేంజ్-2 ఓటు వేయని పోస్టల్ బ్యాలెట్లు మే 3న, మే 8న ఫెసిలిటేషన్ సెంటర్లో సమర్పించాల్సి ఉంటుంది. ఉపయోగించని బ్యాలెట్లు, మిగిలిపోయిన వాటిని మే 10న వెలగపూడిలోని కలెక్టర్ల సమావేశం హాలులో నోడల్ అధికారులకు అప్పజెప్పి రసీదులు తీసుకోవాల్సి ఉంటుందని సిఇఒ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మే 8లోపు ఓటు హక్కు వినియోగించుకోని వారు తర్వాత ఓటు హక్కును వినియోగించుకునే హక్కు ఉండదని పేర్కొన్నారు. అన్ని బ్యాలెట్ పేపర్లు అనెగ్జర్-6తో సహా వాటిని స్టాం÷-రగ్ రూమ్స్లో భద్రపరచాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

# స్వామి ఆశిస్సులతో ఎంపిగా విజయం సాధిస్తా

## భువనగిరి బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్

**యాదాద్రి భువనగిరి,ఏప్రిల్22** తనకు యాదగిరి లక్ష్మి నరసింహ స్వామి వారి ఆశీస్సులు మెండుగా ఉన్నాయని, స్వామి వారి దయతో పార్లమెంట్ ఎన్నికల్లో తప్పక విజయం సాధిస్తానని భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ అన్నారు. సోమవారం ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి క్యామ మల్లేష్ తమ కుటుంబ సమేతంగా శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం క్యామ మల్లేష్ మాట్లాడుతూ నియోజవర్గ ప్రజల అండ, స్వామి వారి ఆశీస్సులు మెండుగా ఉన్నాయన్నారు.

# దొనకల్లో బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరికలు



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 22. (క్విక్ టుడే ) :**
నల్లగొండ మండలం దొనకల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మంచి 20 కుటుంబాలు ఈరోజు నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి హస్తం కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.




# మే-డేను జయప్రదం చేయండి

## ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 22.( క్విక్ టుడే ) :** 138వ మే-డేను ఘనంగా నిర్వహించి జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి పిలుపునిచ్చారు. సోమవారము నల్లగొండ లో జరిగిన ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సమావేశం లో మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని,కార్మిక చట్టాల పునరుద్ధరణకై దేశంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని దేశాన్ని రాజ్యాంగాన్ని ప్రజలను రక్షించుకోవాడానికి ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అమెరికా నగరం 'హే'మార్కెట్లో 1886 మే 1న సమ్మె చేయాలని నిర్ణయించిన ప్రపంచ కార్మికుల సమైక్య సోషలిస్టు మరియు కార్మిక సంఘాల సమ్మె హే మార్కెట్లో భారీ నిరసన ప్రదర్శన ఎనిమిది గంటల పరిధినంకై కదం తొక్కిన కార్మికులు పెట్టుబడిదారులు,వారి గుండాలు,పోలీసులు జరిపిన తుపాకుల కాలుపులో చనిపోయిన వారి రక్తం తో తడిసి ఎగిసిన ఎర్రజెండే మేడే అని అన్నారు.75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో పౌర ప్రజాస్వామ్య పాలన అంతమైందని పెట్టుబడిదారీ విధానం కొనసాగుతుందని కార్మిక వర్గం దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలు 29 చట్టాలను సమూలంగా రద్దుచేసి పెట్టుబడుదాలకు అనుకూలంగా నాలుగు కోడ్ లను తెచ్చిందని అన్నారు, పెన్షన్ చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.హమాలి,ఆటో,ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తేవాలని, భవన నిర్మాణ కార్మికుల మరణానికి 10 లక్షల చెల్లించాలని ఐదు వేల పెన్షన్ ఇవ్వాలని, ఆర్టీసీలో పనిచేస్తున్న ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్లను పర్మనెంట్ చేయాలని, జిల్లాలోని కార్మికులు కర్షకులు అందరూ మే డే ఉత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు ఈ సమావేశం లో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు %ఎస% సయాద్ , ఎడమ సుమతమ్మ, దోటీ వెంకన్న, కౌశాదికారి డి వెంకన్న జిల్లా నాయకులు ఎండి జానీ, శంకర్ ,గుండె రవి,వెంకట్ రాములు,కోట్ల శోభ ,వి లెనిన్,మల్లయ్య ,నీల వెంకటయ్య అమీర్ తదితరులు పాల్గొన్నారు.

# చెల్లిలికి వాటా ఇవ్వాలి..అప్పు ఇవ్వడం ఏంటి

## వైఎస్ షర్మిల ఘాటు వ్యాఖ్యలు



**కర్నూల్,ఏప్రిల్22:** తన సోదరుడు, ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దంపతులు ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డికి అప్పు ఇవ్వడం ఏపీలో హాట్ టాపిక్ అయింది. దీనిపై కాంగ్రెస్ కడప ఎంపీ అభ్యర్థి షర్మిల మాట్లాడుతూ.. జగన్ నాకు అప్పు ఇచ్చారు.. ఆ విషయం నేను అఫిడవిట్ లో చేర్చానని క్లారిటీ ఇచ్చారు. కర్నూల్ జిల్లాలో న్యాయ యాత్ర కొనసాగిస్తున్న వైఎస్ షర్మిల మాట్లాడుతూ.. 'సమాజంలో చెల్లెలికి ఏ అన్న అయినా వాట ఇవ్వాలి. అది ఆడబిడ్డ హక్కు.. ఆడబిడ్డకు ఇవ్వాల్సిన హక్కు అన్నకు ఉంది. ఇది సహజంగా అందరూ పాటిస్తారు. కానీ కొందరు వ్యక్తులు చెల్లెళ్ళకు ఇవ్వాల్సిన ఆస్తి వాటాను తమ వాటాగా భావిస్తారు. తామేదో చెల్లెళ్ళకు గిఫ్ట్ గా ఇస్తున్నామని బిల్డప్ ఇస్తారు. ఒక్క కొసరు ఇచ్చి అదికూడా అప్పు ఇచ్చినట్లు కొందరు చూపిస్తారు. ఈ విషయం కుటుంబానికి, దేవుడికి తెలుసు ' అని ఆస్తిలో వాటా ఇవ్వకపోవడం, అఫిడవిట్ లో పేర్కొన్న అప్పులపై సంచలన వ్యాఖ్యలు చేశారు.'వివేకా పర్సనల్ లైఫ్ ను తప్పుగా చూపిస్తున్నారని, ఇది దారుణమన్నారు. సుదీర్ఘ రాజకీయ జీవితం ఉన్న నాయకుడు వివేకా. ఆయన సేవలు మీరు వాడుకున్నారు. అప్పుడు లేని పర్శనల్ లైఫ్ ఇప్పుడు గుర్తుకు వచ్చిందా అని వైసీపీ నేతల్ని షర్మిల ప్రశ్నించారు. ఎన్నికల్లో ప్రచారం కోసం వివేకా హత్య ను వాడుతున్నాం అనేది కరెక్ట్ కాదు' అన్నారు. నిందితులకు శిక్ష పడితే ఎవరూ రోడ్ల మీదకు వచ్చే వాళ్ళం కాదు. సోదరి సునీత రోడ్ల మీదకు వచ్చి న్యాయం కోసం కొంగుచాపేది కాదు. చిన్నాన్న వివేకా హత్య కేసు నిందితులు, హత్య చేయించిన వాళ్ళు ఒకే దగ్గర ఉన్నారు అని సీబీఐ స్పష్టంగా చెప్పింది. గూగుల్ మ్యాప్స్ అన్ని అవినాష్ రెడ్డి ఇంట్లోనే చూపుతున్నాయి. ఫోన్ కాల్స్ రికార్డ్స్ ఉన్నాయి. హత్యకు సంబంధించి డబ్బు లావాదేవీలు జరిగాయి. అన్ని ఆధారాలు అఃఎ దగ్గర ఉన్నాయి.

సీబీఐ చెప్తేనే నాకు హత్య ఎవరు చేశారు అనే విషయం తెలిసింది. అవినాష్ రెడ్డి కాకుండా వేరే వాళ్ళు చేశారు అని సీబీఐ చెప్పలేదు. హత్య చేయించింది వాళ్ళే కాబట్టి అన్ని ఆధారాలు వాళ్ళే అని చెప్తున్నాయి. చిన్నాన్న వివేకా హత్యతో సునీత కుమిలిపోతోంది. ఇది ఆస్తుల కోసం కాదు.. పదవుల కోసం చేస్తున్న పోరాటం కాదని వైఎస్ షర్మిల అన్నారు. బాబాయ్ వివేకాను గొడ్డలితో దారుణంగా నరికి చంపి, హత్యను మభ్య పెట్టాలి అని చూస్తున్నారని తెగించి న్యాయం కోసం నిలబడ్డాం అన్నారు. రేపు మాకైనా, మా పిల్లలకు అయినా ఏమవుతుందో తెలియదు అంటూ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. న్యాయం కోసం మొండిగా పోరాటం చేస్తున్నాం, నాకు చంద్రబాబు తో అవసరం లేదన్నారు. నేను వైఎస్ఆర్ బిడ్డను, వేరొకరి స్పీచ్ పట్టుకొని చదవాల్సిన అవసరం లేదన్నారు.

# మరో 38మందితో కాంగ్రెస్ జాబితా

## మైనార్టీలకు అధిక సీట్లు కేటాయింపు

**న్యూఢిల్లీ,ఏప్రిల్22:** ఏపీ ఎన్నికలకు 38 మంది అభ్యర్థుల మరో జాబితాను కాంగ్రెస్ పార్టీ వెల్లడించింది. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రకటించారు. ఇప్పటికే ప్రకటించిన కొన్ని స్థానాల్లో అభ్యర్థులను మార్చారు. ఈక్రమంలో మైనార్టీలకు కాంగ్రెస్ పెద్దపీట వేసింది. పలు స్థానాల్లో వారికి అధిక సీట్లు కేటాయించారు. శ్రీకాకుళం - అంబటి కృష్ణారావు, బొబ్బిలి- మరిపి విద్యాసాగర్ గజపతినగరం-దోలా శ్రీనివాస్, నెల్లిమర్ల - ఎస్.రమేశ్‌కుమార్, విశాఖపట్నం ఉత్తరం -లక్కరాజు రామారావు, చోడవరం - జగత్ శ్రీనివాస్, యలమంచిలి - టి.నర్సింగ్ రావు, పి.గన్నవరం (ఎస్సీ) - కె.చిట్టిబాబు, ఆచంట - నెక్కంటి వెంకట సత్యనారాయణ, విజయవాడ(ఈస్ట్) -సుంకర పద్మశ్రీ, జగ్గయ్యపేట - కర్నాటి అప్పారావు, తాడికొండ (ఎస్సీ) - మంచాల సుశీల్ రాజా, రేపల్లె - మోపిదేవి శ్రీనివాసరావు,తెనాలి-ఎస్‌కే బషీద్, గుంటూరు వెస్ట్ -డాక్టర్. రాచకొండ జాన్ బాబు,చీరాల-ఆమంచి కృష్ణమోహన్, ఒంగోలు-తుర్లపాక నాగలక్ష్మీ, కనిగిరి-దేవరపల్లి సుబ్బారెడ్డి,కావలి -పొదలకూరి కల్యాణ్, కోవూరు-నారపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి, సర్వేపల్లి-పి.వి. శ్రీకాంత్‌రెడ్డి,గూడురు(ఎస్సీ)డాక్టర్. యు రామకృష్ణా రావు సూళ్లురుపేట(ఎస్సీ- చందనమూడి శివ,వెంకటగిరి - పి.శ్రీనివాసులు, కడప- తుమ్మన్ కల్యాల్ అస్జల్ అలీఖాన్, పులివెందుల- మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి, జమ్మలమడుగు - బ్రహ్మానందరెడ్డి పాముల ప్రొద్దుటూరు - షేక్ పూల మహ్మద్ నజీర్, మైదుకూరు- గుండ్లకుంట శ్రీరాములు, ఆళ్లగడ్డ- బారగొడ్ల హుస్సేన్, శ్రీశైలం- అసర్ సయ్యద్ ఇస్మాయిల్, బనగానపల్లె - గూటం పుల్లయ్య, డోన్-గారపాటి మధులెట్టి స్వామి, ఆదోనీ - గొల్ల రమేశ్, ఆలూరు - నవీన్ కిషోర్ ఆరకట్ల, కల్యాణ్‌దుర్గం- పి. రాంభూపాల్ రెడ్డి, హిందూపురం ధర్మవరం- రంగాన అశ్వర్థ నారాయణలకు కేటాయించారు.

# ఎన్నికల ముందు మమతకు భారీ షాక్

## - 2016 నాటి స్టేట్ లెవల్ సెలక్షన్ టెస్ట్ రద్దు - కోల్‌కతా ఐకోర్టు సంచలన తీర్పు



**కోల్‌కతా,ఏప్రిల్ 22:** పశ్చిమ బెంగాల్ రాజకీయాలను కుదిపేసిన ఉపాధ్యాయ నియామక కుంభకోణం వ్యవహారంలో కలకత్తా హైకోర్టు సోమవారం సంచలన తీర్పు వెలువరించింది. 2016 నాటి స్టేట్ లెవల్ సెలక్షన్ టెస్ట్ నియామక పక్రియ చెల్లదని స్పష్టం చేసింది. ఆ పరీక్షతో జరిపిన నియామకాలను తక్షణమే రద్దు చేయాలని ఆదేశించింది. అంతేగాక, దీని కింద ఉద్యోగాలు సాధించిన టీచర్లు తమ వేతనాన్ని తిరిగి ఇచ్చేయాలని వెల్లడించింది. ప్రభుత్వ ప్రాయోజిత, ఎయిడెడ్ పాఠశాలల్లో 9 నుంచి 12 తరగతులకు ఉపాధ్యాయులతో పాటు గ్రూప్ సి, గ్రూప్ డి స్టాఫ్ సిబ్బంది నియామకాల కోసం 2016లో బెంగాల్ సర్కారు రాష్ట్ర స్థాయి సెలక్షన్ పరీక్ష నిర్వహించింది. 24,650 ఖాళీల భర్తీ కోసం చేపట్టిన ఈ రిక్రూట్‌మెంట్ పరీక్షకు 23 లక్షల మందికి పైగా హాజరయ్యారు. అనంతరం ఇందులో ఎంపిక పక్రియ చేపట్టి 25,753 మందికి అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేశారు. ఈ నియామక పక్రియలో అవకతవకలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. దీనిపై దర్యాప్తు చేపట్టాలని న్యాయస్థానాల్లో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ క్రమంలోనే సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ పిటిషన్లపై విచారణ నిమిత్తం కోల్‌కతా హైకోర్టులో ప్రత్యేక డివిజన్ బెంచ్ ఏర్పాటైంది. దీనిపై సుదీర్ఘ విచారణ జరిపిన ఈ ధర్మాసనం.. 2016 నాటి టీచర్ల నియామక పక్రియలో అవకతవకలు జరిగినందున అది చెల్లదని తీర్పు వెలువరించింది. తక్షణమే ఆ నియామకాలను రద్దు చేసి కొత్త నియామక పక్రియ ప్రారంభించాలని పశ్చిమ బెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్‌ను సూచించింది. నాటి వ్యవహారంపై మరింత సమగ్ర దర్యాప్తు జరిపి మూడు నెలల్లోగా నివేదిక సమర్పించాలని సీబీఐకి ఆదేశాలు జారీ చేసింది. ఇదే సమయంలో 2016 ఉపాధ్యాయ నియామక పక్రియతో ఉద్యోగాలు పొందిన టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది నాలుగు వారాల్లోగా తాము అందుకున్న వేతనాలను తిరిగి ఇచ్చేయాలని ఆదేశించింది. ఆ డబ్బు వసూలు బాధ్యతలను జిల్లా కలెక్టర్లకు అప్పగించాలని సూచించింది. ఈ కుంభకోణానికి సంబంధించిన కేసులో మాజీ విద్యాశాఖ మంత్రి, తృణమూల్ కాంగ్రెస్ సీనియర్ నేత పార్థా ఛటర్జీ ఈడీ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అయితే కోల్‌కత్తా హైకోర్టు తీసుకున్న తాజా నిర్ణయం.. మమతా ప్రభుత్వానికి పెద్ద దెబ్బ అనే అభిప్రాయం అయితే రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది. అయితే ఈ మొత్తం ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర భర్తీ పక్రియ మళ్లీ తాజాగా నిర్వహించాలని సూచించింది. ఇక ఈ పక్రియ అంతా పశ్చిమ బెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్ ద్వారా భర్తీ జరగాలని ఆ ఆదేశాల్లో ధర్మాసనం స్పష్టం చేసింది. ఇక 2016లో ఎయిడ్ స్కూళ్లలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతరుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ లెవెల్ సెలక్షన్ టెస్ట్ నిర్వహించింది. మొత్తం 24,640 ఉపాధ్యాయుల పోస్టులకు ఈ పరీక్ష నిర్వహించారు. దీంతో దాదాపు 23 లక్షల మంది ఈ పరీక్షకు హాజరయ్యారు.

# కాంగ్రెస్‌ను కూల్చే అవసరం మాకు లేదు

## - ప్రభుత్వాలను కూల్చడం కాంగ్రెస్ చరిత్ర - బిజెపి అభ్యర్థి బండి సంజయ్ వ్యాఖ్యలు



**కరీంనగర్,ఏప్రిల్ 22** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే ఉద్దేశం గానీ, అవసరం గానీ బీజేపీకి లేదని బండి సంజయ్ స్పష్టం చేశారు. ప్రభుత్వాలను కూల్చడం కాంగ్రెస్ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య అని వ్యాఖ్యానించారు. కరీంనగర్ లోక్‌సభ పరిధిలో పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించి ప్రచారం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పాపం.. కాంగ్రెస్‌ను చూస్తే జాలేస్తోందని, లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీకి పోటీ చేసే అభ్యర్థులే దొరకట్లేదని ఎద్దేవా చేశారు. 'రాముడిపై భక్తి ఉండాలి. కానీ.. రాముడి పేరు వింటేనే బీఆర్ఎస్, కాంగ్రెసోళ్లు భయపడిపోతున్నారు. అయోధ్య అక్షింతలను రేషన్ బియ్యం అనేటోళ్లను ఏమనాలె? బీఆర్ఎస్ గుడిని మింగే రకమయితే, కాంగ్రెస్ గుడిలోని లింగాన్ని కూడా మింగే రకం' అని నిప్పులు చెరిగారు. తనను ఓడించేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి కుమ్మక్కు కుట్రలకు తెరదీశాయన్నారు. మాజీ మంత్రి కేటీఆర్, మంత్రి పొన్నం ప్రభాకర్ కుమ్మక్కై సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను సంక్షోభంలోకి నెట్టారని సంజయ్ ఆరోపించారు. యారన్ కొనుగోళ్లలో రూ.కోట్ల మేర దోపిడీ జరుగుతుంటే, నేతన్నలు నష్టపోతుంటే.. ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు? అని నిలదీశారు. వస్త్ర పరిశ్రమ సంక్షోభానికి బాధ్యత వహించాల్సింది బీఆరెస్సేనని అన్నారు. కేటీఆర్ మంత్రిగా ఉన్నప్పుడు కొన్ని కంపెనీల వద్ద నుంచే నూలు కొనుగోలు చేయాలని షరతు పెట్టారని, ఆ కారణంగానే నేతన్నలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేటీఆర్‌తో కుమ్మక్కు కాలేదని నిరూపించుకోవాలన్నా... చేనేత కార్మికుల సంక్షేమంపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా.. ఈ అంశాలపై విచారణ చేపట్టాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సవాల్ విసిరారు. చేనేత కార్మికులకు ఏడాదిపాటు ఉపాధికి ఇబ్బంది లేకుండా ఆర్డర్లు ఇవ్వాలని, పాత విద్యుత్ బకాయిలు మాఫీ చేయాలని, రూ.370కోట్లతో ప్రవేశపెట్టిన వర్కర్ టు ఓనర్ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.

# ఎపి టెన్త్ ఫలితాలు విడుదల

**ఫలితాల్లో 86.69 శాతం ఉత్తీర్ణత నమోదు**

**బాలికలు 89.17 శాతం ఉత్తీర్ణతతో బాలికల పైచేయి**

**96.37 శాతంతో పార్వతీపురం మన్యం జిల్లా ప్రథమస్తానం**

**62.47 శాతంతో చివరి స్థానంలో నిలిచిన కర్నూలు**




**విజయవాడ,ఏప్రిల్22:** పదోతరగతి పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. సోమవారం ఉదయం 11 గంటలకు విజయవాడలో ఎపి విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్ విడుదల చేశారు. ఫలితాలను వెబ్ సైట్‌లో చూడొచ్చు. ఏపీ పదో తరగతి ఫలితాల్లో 86.69 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఫలితాల్లో బాలికలు పైచేయి సాధించారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణత వివరాలను విద్యా కమిషనర్ సురేష్ కుమార్ వివరించారు. బాలికలు 89.17 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 84.32 శాతం పాసయ్యారు. 2,803 పాఠశాలలు శతశాతం.. 17 స్కూళ్లలో సున్నా ఉత్తీర్ణత నమోదైంది. 96.37 శాతంతో పార్వతీపురం మన్యం జిల్లా అగ్రస్థానంలో నిలవగా.. 62.47 శాతంతో కర్నూలు చివరి స్థానం దక్కించుకుంది. ఏపీ రెసిడెన్షియల్, బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 98.43 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ప్రైవేటు అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో 96.72 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఏపీ మోడల్ స్కూళ్లలో 92.88 శాతం, సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో 94.56, ఆశ్రమ పాఠశాలల్లో 90.13 శాతం, కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో 88.96 శాతం, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలల్లో 89.64 శాతం, జిల్లా పరిషత్ పాఠశాలల్లో 79.38 శాతం, ప్రైవేటు ఎయిడెడ్ పాఠశాలల్లో 80.01 శాతం, మున్సిపల్ హైస్కూళ్లలో 75.42 శాతం విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలల్లో 74.40 శాతం విద్యార్థులు పాసయ్యారు. ఫలితాల్లో 69.26 శాతం ఫస్ట్ క్లాస్‌లో ఉత్తీర్ణత సాధించారు. 11.87 శాతం సెకండ్ క్లాస్, 5.56 శాతం మంది థర్డ్ క్లాస్‌లో పాసయ్యారు. మే 24 నుంచి జూన్ 3 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. రేపటి నుంచి ఆన్‌లైన్‌లోనే రీవాల్యుయేషన్, రీకౌంటింగ్ దరఖాస్తులు స్వీకరించనున్నారు. 4 రోజుల్లో అధికారిక వెబ్‌సైట్ నుంచి మెమోలు డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించనున్నారు. పదో తరగతి పరీక్షలను మార్చి 18 నుంచి 30 వరకు నిర్వహించిన సంగతి విదితమే. ఈ పరీక్షలకు దాదాపు 6.3 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. వారిలో 86.69 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. పరీక్షలకు దాదాపు 7 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో రెగ్యులర్ విద్యార్థులు 6.16 లక్షలు, గతేడాది ఫెయిలై రీ ఎన్‌రోల్ అయిన విద్యార్థులు లక్షకుపైగా ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 3743 పరీక్షా కేంద్రాల్లో పదోతరగతి పరీక్షలు నిర్వహించారు. ఇకపోతే రెసిడెన్షియల్ 98.43 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఏపీ బీసీ వెల్ఫేర్ స్కూళ్లలో 98. 40 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఏపీ మోడల్ స్కూళ్లలో 92.88 శాతం ఉత్తీర్ణత నమోదైంది. సోషల్ వెల్ఫేర్ 98.45 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఆశ్రమ స్కూళ్లు 90.10 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్లు 89.46 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఏప్రిల్ 20తో మూల్యాంకనం పూర్తయింది. పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు మే 24 నుంచి జూన్ 3 వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు.

# తెలంగాణలో మరో పదిరోజుల్లో ఫలితాలు

## ఇసి అనుమతితో అధికారుల కసరత్తు

**హైదరాబాద్,ఏప్రిల్22:** తెలంగాణలో పదోతరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలు మరో 10 రోజుల్లో వెలువడే అవకాశం ఉంది. ఎన్నికల సంఘం నుంచి అనుమతి రావడంతో ఫలితాల వెల్లడికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. టెన్త్ జవాబపత్రాల మూల్యాంకన పక్రియ ఏప్రిల్ 20తో ముగిసింది. ఫలితాలను డీకోడింగ్ చేయడానికి మరో వారంరోజులకు పైగా సమయం పట్టే అవకాశం ఉంది. దీంతో 10 రోజుల్లో ఈ పక్రియ అంతా పూర్తిచేసి ఏప్రిల్ 30న ఫలితాలను వెల్లడించాలని అధికారులు భావిస్తున్నారు. ఒకవేళ ఏప్రిల్ 30న కుదరని పక్షంలో మే 1న పదోతరగతి ఫలితాలను వెల్లడించే అవకాశం ఉంది. ఎన్నికల కోడ్ దృష్ట్యా మంత్రులుకాకుండా విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం వీటిని విడుదల చేయనున్నారు. ఈ ఏడాది మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పదోతరగతి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా 5,08,385 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో 2,57,952 మంది బాలురు కాగా.. 2,50,433 మంది బాలికలు ఉన్నారు. ఏప్రిల్ 3 నుంచి పదోతరగతి జవాబపత్రాల స్పాట్ వాల్యూయేషన్ పక్రియ మొదలైంది.

# పెరిగేది కొండంత...దిగేది గోరంత

## స్వల్పంగా దిగివచ్చిన పిసిడి ధరలు

**హైదరాబాద్,ఏప్రిల్22:** బంగారం కొనుగోలుదారులకు గుడ్ న్యూస్.. ధరలు భారీగా పెరుగుతున్న క్రమంలో స్వల్పంగా దిగి వచ్చాయి. గత కొన్ని రోజులుగా రాకెట్ వేగంతో పరుగులు పెడుతున్న పసిడి ధరలకు బ్రేక్ పడింది. దీంతో పసిడి ప్రియులకు కాస్త ఊరట లభించింది. సామాన్య జనాలకు అందకుండా కొండెక్కి కూర్చుకున్న ధరలు దిగి వచ్చాయి. ఏప్రిల్ 22వ తేదీ సోమవారం బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి. 22 క్యారెట్ల తులం బంగారంపై రూ.500 తగ్గగా, 22 క్యారెట్ల తులం బంగారంపై రూ.550 తగ్గింది. ఇక కిలో వెండిపై రూ.1000 తగ్గింది. తాజా తగ్గుదలతో తెలుగు రాష్టాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం..హైదరాబాద్ నగరంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.67,550 ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.73,690గా ఉంది. విజయవాడలోనూ ఇవే ధరలు ఉన్నాయి. దేశరాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.67,790 ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.73,840గా ఉంది.

# భువనగిరి అభ్యర్థిగా క్యామ మల్లేశ నామినేషన్

**యాదాద్రి భువనగిరి,ఏప్రిల్22:** భువనగిరి పార్లమెంట్ స్థానానికి భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థిగా క్యామ మల్లేష్ రెండు సెట్లతో తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి హనుమంతు కే.జండగేకు అందజేశారు. ఆయన వెంట మాజీ మంత్రులు పొన్నాల లక్ష్మయ్య, ఉమా మాధవరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# నేడు హనుమత్ జయంతి

## శోభాయాత్రకు భారీగా ఏర్పాట్లు

**హైదరాబాద్,ఏప్రిల్ 22:** మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా హైదరాబాద్ నగరంలో హనుమాన్ జయంతి శోభా యాత్ర నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ క్రమంలోనే ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. వివిధ ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను మళ్లించనున్నారు. రేపు ఉదయం 11:20 గంటలకు ఆంజనేయుని శోభా యాత్ర ప్రారంభం కానుంది.

# సర్వేలపై ఎన్నికల సంఘం స్పందించాల్సిందే !




పార్లమెంటుతో పాటు..కొన్న రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో నేతలు దూసుకుపోతున్నారు. ఎండల వేడిమి తరుముతున్నా..నేతలు ఎక్కడా వెనక్కి తగ్గడం లేదు. ఈ నెలరోజులు కష్టపడితేనే అధికారం దక్కుతుందని వారికి తెలుసు. అందుకే అలవికాని హామీలు గుప్పిస్తున్నారు. నగదు బదిలీలపై ఇష్టం వచ్చినట్లు హామీలు ఇస్తున్నారు. అధికారమే లక్ష్యంగా ఓటర్లను ప్రలోభ పెడుతున్నారు. దీనికితోడు ఎన్నికల వేళ.. పార్టీలు, అభ్యర్థులకు అనుకూలంగా సర్వేలు వెలువరిస్తున్నాయి. పార్టీలకు అనుకూలంగా సర్వేలు వస్తున్నాయి. ఫలానా పార్టీ విజయం సాధిస్తుందనో లేక..ఫలానా వ్యక్తి గెలుస్తాడనో సర్వేలు పుంఖానుపుంఖాలుగా వార్తలను వెదజల్లుతున్నాయి. యూట్యూబర్లు ఎవరికి వారు తమకు అనుకూలంగా ఉన్న రీతిలో ప్రచారం సాగిస్తున్నారు. ప్రధానంగా కేంద్రంలోమోడీ నేతృత్వంలోని ఎన్‌డి 400సీట్లు దక్కించుకుంటుందని కొందరు..కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని కొన్ని సర్వేలు వెల్లడిస్తున్నాయి. సర్వేలన్నీ ఆయా పార్టీలు తమకు అనుకూలంగా చేయించుకుంటున్నవే తప్ప మరోటి కాదు. ఒక్కో ఎంపీ నియోజకవర్గంలో కనీసం 15 లక్షల ఓటర్లు ఉంటే..కేవలం ఓ 5 వేల మందిని కూడా ప్రశ్నించకుండానే సర్వే నివేదికలు తయారు చేస్తున్నారు. కనసీం 5వేల మందినైనా సర్వే చేస్తున్నా రా అంటే అదికూడా అనుమానమే. దీనిని పార్టీల గ్రూపుల్లో విపరీతంగా ప్రచారం చేయిస్తున్నారు. సామాజిక మాధ్యమాలు విస్తరించిన వేళ..ప్రచారాలకు ప్రాధాన్యం పెరిగింది. మీడియా చానెల్స్, కేంద్ర ఇంటెలిజెన్స్ పేరుతో ఫేక్ సర్వేలూ వ్యాప్తి చేస్తున్నారు. ఇలాంటి వాటిని కట్టడి చేయడంలో కేంద్ర ఎన్నికల సంఘం విఫలం అయ్యింది. సర్వేలపైనా కట్టడి చేయవలిసిందే. వాటిపై ఆంక్షలు ఉండాల్సిందే. లేకుంటే ప్రజల్లో ఓ రకమైన ఫోబియా సృష్టించే పరిస్థితి కనిపిస్తోంది. ఎందుకంటే ప్రజలు ఎవరికి ఓటేస్తారో తెలియదు. ఎవరికి ఓటేయాలో ఆలోచించుకునే అవకాశం కూడా ఇవ్వకుండా..వారి అభిప్రాయాలను కూడా వీరే వెల్లడిస్తు న్నారు. ఎందుకంటే లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో దేశంలో, రాష్ట్రంలో నిత్యం సర్వే రిపోర్టుల పేరుతో ప్రజల్లో ఓ రకమైన భావజాలం నింపే ప్రయత్నం చేస్తున్నాయి. ఈ సర్వేలు ఎపుడు చేశారో, ఏ ప్రాంతాల్లో చేశారో, ఎంత మందితో మాట్లాడారో కూడా అర్థం కావటం లేదు. ఇలా చేయడం అనుకూల మైనా, ప్రతికూలమైనా ఎలాంటి ప్రభావం చూపుతుందో అన్న భయంతో నేతలు తలలు పట్టుకుంటున్నారు. కేవలం 5 వేలలోపు మందితో మాట్లాడి ఫలానా నియోజకవర్గంలో ఫలానా పార్టీదే విజయం.. పలనా అభ్యర్థే గెలుస్తున్నాడంటూ సర్వే రిపోర్టులను సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారం చేస్తున్నారు. కొన్ని యూట్యూబ్ చానెళ్లు వీటిని ప్రసారం చేస్తూ పోటీ చేస్తున్న అభ్యర్థులకు కొత్త తలనొప్పులు తెస్తున్నాయి. ఇందులో నిజమెంతో. .అబద్ధమెంతో..అభూతకల్పనలు ఇంకెంతో తెలియక నేతలు అయోమయం చెందుతున్నారు. కొన్ని సర్వే ఏజెన్సీలు రాజకీయ పార్టీలకు అనుకూలంగా ఎన్నికల సమయంలో విడుదల చేస్తూ ఇస్తున్నాయి. ఇక ప్రముఖ మీడియా చానెల్ సర్వే రిపోర్ట్ అంటూ సోషల్ మీడియాలో పార్టీలకు చెందిన మీడియా బాధ్యులు కూడా ఫేక్ సర్వే రిపోర్ట్‌లను రెడీ చేసి సర్క్యులేట్ చేస్తున్నారు. ఈ చానెల్స్ కు ఉన్న క్రెడిబిలిటీతో వీటిని పబ్లిక్ ను ఈజీగా నమ్మించవచ్చన్న ఉద్దేశంతో ఇలా చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇలాంటివన్నీ ఫేక్ అని తెలిసినా ఎన్ఇనకల సంఘం ఇప్పటి వరు వీటిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. రాష్ట్రంలో ఒక్కో లోక్‌సభ నియోజకవర్గంలో కనీసంగా 15లక్షలకుపైనే ఓటర్లు ఉన్నారు. దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గమైన మల్కాజ్ గిరిలో అయితే సుమారు 32 లక్షల ఓటర్లు ఉంటారు. యూత్, మహిళలు, కార్మికులు, రైతులు, వృద్ధులు, డైలీ వర్కర్లు, సెటిలర్స్, ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం వచ్చిన వాళ్లు ఇలా ఎన్నో వర్గాల ఓటర్లు ఉండగా కేవలం 5వేల మంది శాంపిల్స్ తో సర్వే చేసి ఓటర్లు ఇలాగే జడ్జిమెంట్ ఇస్తున్నారని చెప్పటం ఎంతవరకు సబబు. ఇదంతా అభ్యర్థులను ప్రభావితం చేయడంతో పాటు, ఓటర్లను మాయలో పడేయమే అవుతుంది. ఇది కరెక్ట్ కాదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అన్ని వర్గాల ఓటర్లతో మాట్లాడకుండా, నియోజకవర్గంలో ఏం సమస్యలు ఉన్నాయి, గత ఎంపీలు ఏ సమస్యలు పరిష్కరించారో..కొత్తగా ప్రజలు ఎలాంటి పరిష్కారం కోరుకుంటున్నారో ఇందులో ప్రతిఫలించ డం లేదు. నేతలు ప్రజలకు అందుబాటులో ఉన్నారా లేదా అన్న ప్రశ్నలు లేకుండానే సర్వేలు వదులు తున్నారు. ప్రస్తుత సర్వే రిపోర్ట్‌లు చూస్తుంటే ఇదంతా ఓ పద్ధతి ప్రకారం కొందరి మేలు కోసం చేస్తున్నా రన్న డొల్లతనం బయటపడుతోంది. రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఇలాంటి ఉదాహరణలు ఎన్నో బయటకు వచ్చాయి. పోటీ చేయని పార్టీ అభ్యర్థి గెలుస్తున్నాడని సర్వే రిపోర్ట్ లు ఇవ్వడంతో అందరూ అవాక్కయ్యారు. ఇలాంటి ఫేక్ సర్వేలు, విశ్వసనీయత లేని సర్వేల వల్ల న్యూస్ ఏజెన్సీలకు విలువ ఉండటం లేదని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. అసెంబ్లీ, ఎంపీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఇంటెలిజెన్స్ పేరుతో కూడా ఫేక్ సర్వే రిపోర్ట్‌లు బయటకు వస్తున్నాయి. ఇక ఈ సర్వేలను ప్రముఖ న్యూస్ చానెల్స్ టెలికాస్ట్ చేసినట్లు కూడా వీడియోలు క్రియేట్ చేసి పార్టీల గ్రూప్ లలో సర్క్యులేట్ చేస్తున్నారు. దీంతో ఆయా చానెళ్ల యాజమాన్యాలు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదులు చేస్తున్నాయి. ఇలాంటి సమయంలో కేంద్ర ఎన్నికల సంఘం గట్టి నిర్ణయం తీసుకోవాలి. ఇలాంటి సర్వేలపై ఆంక్షలు విధించాలి. ప్రజలను తప్పుదోవ పట్టించే సర్వేలను బయటకు రాకుండా కట్టడి చేయాలి. లేకుంటే ప్రజాస్వామ్య భారంతలో వాటి వల్ల అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి ఉంటుంది. కొన్ని సార్లు ప్రతికూల ఫలితాలు కూడా రావచ్చు. ఈ ఎన్నికలకుముందే త్వరగా ఇలాంటి సర్వేలను నిషేధిస్తూ..ఎన్ఇనకల సంఘం నిర్ణయం తీసుకోవాలి. లేకుంటే ప్రమాదం ఎదర్కోక తప్పదు.

# మోడీ ఛరిష్మాను నమ్ముకున్న బిజెపి

**- 12 సీట్లు గెలుస్తామన్న ధీమాలు రాష్ట్ర నేతలు**

**- దక్షిణాదిలో తెలంగాణపై దృష్టి పెట్టిన అగ్రనాయకత్వం**



**హైదరాబాద్,ఏప్రిల్22:** తెలంగాణలోని 17 పార్లమెంట్ స్థానాల్లో పది నుంచి 12 స్థానాల్లో విజయం సాధించడమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ ముందుకు సాగుతోంది. మోడీ ఛరిష్మాతో 12 సీట్లు సాధిస్తామని రాష్ట్ర బిజెపి నేతలు బలంగా నమ్ముతున్నారు. అన్నింటికీ నమో అంటున్నారు. ఈ నేపథ్యంలో ఆ పార్టీ అగ్ర నేతలు తెలంగాణలో ప్రచారానికి ప్రధాన్యత ఇవ్వబోతున్నారు. ఈ మేరకు ఆయా స్థానాలు గెలిచేందుకు ఉన్న అవకాశాలు, అక్కడ అనుసరించాల్సిన వ్యూహాలపైనా రాష్ట్ర నాయకులకు పార్టీ అగ్రనాయకత్వం దిశా, నిర్ధేశం చేసింది. క్షేత్రస్థాయిలో తమకు సానుకూలంగా ఉన్న అంశాలను మరింత బలోపేతం చేసుకోవడంతోపాటు ముఖ్య నేతల ప్రచారం కూడా తోడైతే విజయం సాధించడం సులభమవు తుందన్న భావనను ఆ పార్టీ నాయకులు వ్యక్తం చేస్తున్నారు. అందుకు అనుగుణంగానే ఆ పార్టీ అగ్ర నేతలు రాష్ట్ర పర్యటనకు క్యూ కడుతున్నారు. పార్టీ ప్రచారానికే కాకుండా ముఖ్య నేతలు నామినేషన్ దాఖలు కార్యక్రమానికి కూడా కొందరు కేంద్ర మంత్రులు, జాతీయ నాయకులు హాజరయ్యే అవకాశాలు ఉన్నట్టు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అందుకే దక్షిణాదిలో ప్రధానంగా తెలంగాణలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలపై బీజేపీ అగ్రనాయకత్వం దృష్టి సారించింది. ఇప్పటికే తెలంగాణలోని కీలక నేతలు ఆయా నియోజకవర్గాల్లో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నెల చివరి వారంలో కేంద్ర అగ్ర నాయకులు కూడా తెలంగాణలో ప్రచారానికి రానున్నారు. ముఖ్య నాయకుల ప్రచారంతో జోరు పెంచేందుకు బీజేపీ సిద్ధమవుతోంది. ఈ నెల 25న నామినేషన్ల దాఖలు గడవు ముగియనున్ననేపథ్యంలో పలువురు జాతీయ నేతలు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ప్రచారానికి వస్తున్నారు. ఈ నెల 25న బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్ర పర్యటనకు రానున్నారు. ఈ పర్యటనలో భాగంగా వరంగల్‌తోపాటు మరో మూడు చోట్ల ఆయన ప్రచారం చేస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అదే సమయంలో పార్టీ ముఖ్య నేతలతో ఆయన సమావేశం కానున్నారు. రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాల పరిధిలో పార్టీ పరంగా నిర్వహిస్తున్న ప్రచారం, ప్రజలకు చేరవయ్యేందుకు అమలు చేస్తున్న కార్యాచరణ, పోలింగ్ బూత్ స్థాయిల్లో జరుగుతున్న కృషి, ఎన్నికలకు సంబంధించిన ఇతర అంశాలను ఆయన రాష్ట్ర ముఖ్య నేతలతో ఆయన సమీక్షించనున్నారు. ఇదే విషయాన్ని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి వెల్లడించారు. అమిత్ షాతోపాటు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర పార్టీ ఇన్‌చార్జ్ సునీల్ బన్సల్ కూడా ఆది, పార్టీ ఎన్నిలకు సిద్ధమవుతున్న తీరు, క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న ప్రచారంపై ఆయన సమీక్షించనున్నట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణలోని పలు పార్లమెంట్ స్థానాల పరిధిలో ప్రచారాన్ని నిర్వహించేందుకు ప్రధాని మోదీ కూడా రానున్నారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఇంకా ఖరారు కాలేదు. ఈ నెలాఖరులో గానీ, మే మొదటి వారంలోగానీ పర్యటనకు రానున్నట్టు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రధాని మోదీ ఇప్పటికే ఒకసారి ప్రచారానికి వచ్చారు. మలి విడత ప్రచారానికి రానున్న ప్రధాని మోదీ మూడు నాలుగు సభలతోపాటు రోడ్ షోల్లో పాల్గొంటారని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. ప్రధాని పాల్గొననున్న సభలు, రోడ్ షోలకు సంబంధించిన వివరాలను పార్టీ నాయకత్వం ఖరారు చేయాల్సి ఉంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా కూడా ఈ నెలాఖరు లేదా మే పదో తేదీలోగా రాష్ట్రానికి వస్తారని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# ఓరుగల్లు కోటపై పార్టీల దృష్టి

**- గెలుపు లక్ష్యంగా దూసుకుపోతున్న నేతలు**

**- కడియం, ఆరూరిల ఓటమి ధ్యేయంగా బిఆర్ఎస్ ప్లాన్ - నేడు పార్టీ కార్యకర్తలతో భేటీ కానున్న కెటిఆర్**



**వరంగల్,ఏప్రిల్22:** వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ప్రధాన పార్టీలె గెలుపు కోసం కసరత్తు చేస్తున్నాయి. వరంగల్ లోక్ సభ స్థానం ఎస్సీ రిజర్వ్డ్ కాగా, ఇక్కడ ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ నుంచి కడియం కావ్య, బీజేపీ నుంచి ఆరూరి రమేశ్, బీఆర్ఎస్ నుంచి మారపెల్లి సుధీర్ కుమార్ పోటీలో నిలిచారు. కాగా, పోలింగ్ తేదీ దగ్గర పడుతుండటంతో ప్రధానంగా కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ప్రచారం ముమ్మరం చేశారు. కడియం కావ్య మార్నింగ్ వాక్ లు నిర్వహిస్తూ ప్రచారాలు చేస్తున్నారు. పార్లమెంట్ నియోజక వర్గంలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లవారీగా సోషల్ మీడియా వింగ్‌తో పాటు పార్టీ వివిధ విభాగాలకు చెందిన నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. మరోవైపు బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేశ్ కూడా ప్రచార దూకుడు పెంచారు. ప్రత్యేకంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రచార రథాలు రెడీ చేయించి తిప్పుతున్నారు. బీఆర్ఎస్ నుంచి బరిలో నిలిచిన డాక్టర్ మారపెల్లి సుధీర్ కుమార్ మాత్రం పార్టీ మీటింగులకే పరిమితం కాగా, నామినేషన్ వేసిన తర్వాత నుంచి ప్రచార కార్యక్రమాలు హోరెత్తించనున్నట్లు పార్టీ నేతలు చెబుతున్నారు.

ప్రధానంగా తమ పార్టీని వీడిన ఆరూరి రమేశ్, కడియం కావ్యలను ఓడించడమే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రత్యేక దృష్టి సారించింది. మరోవైపు ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో ప్రధాన పార్టీలు ప్రచారంలో వేగం పెంచాయి. ఇప్పటికే నామినేషన్ల పక్రియ ప్రారంభం కాగా, అభ్యర్థులు ఓ వైపు జనాల్లోకి ఉరుకులు, పరుగులు పెట్టడంతో పాటు చేరికలు, నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. దీంతో వరంగల్ లో ప్రచార వేడి మొదలవగా.. ఎంపీ టికెట్ గెలవడమే లక్ష్యంగా ప్రధాన పార్టీల అగ్రనాయకులు ఓరుగల్లు బాట పడుతున్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్, కాంగ్రెస్ తరఫున సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్ లో రోడ్డు షోలు, ప్రచార సభలు నిర్వహించనుండగా, ఏప్రిల్ నెలాఖరులో బీజేపీ అగ్రనేతలు పర్యటించనున్నారు. ఇలా ప్రధాన పార్టీల అగ్రనేతలు ఓరుగల్లు బాట పడుతుండటంతో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కుతోంది. కడియం పార్టీ మార్పు తర్వాత కాంగ్రెస్, బీఆర్?ఎస్ మధ్య తీవ్ర వైరం ఏర్పడగా, ఎలాగైనా కడియంను ఓడగొట్టాలని గులాబీ పార్టీ కసిగా ఉంది. ఈ నేపథ్యంలోనే పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్?ను వరంగల్ కు తీసుకొచ్చి ఇక్కడి పరిస్థితులను చక్కదిద్దుకోవాలని పార్టీ నేతలు భావిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ నెల 23న మాజీ మంత్రి కేటీఆర్ వర్ధన్నపేట కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొని, కార్యకర్తలకు దిశా నిర్దేశర చేయనున్నారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ 28న వరంగల్ లో రోడ్డు షో నిర్వహించనున్నారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం 24న మడికొండలో నిర్వహించే ప్రచార సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు.

ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కు చెందిన వారే ఉండటం, ప్రజల్లో కూడా సానుకూల స్పందన ఉందనే ఉద్దేశంతో ఇక్కడి నేతలున్నారు. ఈ తరుణంలో సీఎం సభ మరింత కలిసి వస్తుందనే భావనలో ఉన్నారు. వరంగల్ ఎంపీ సీటుపై ఆశలు పెట్టుకున్న బీజేపీ ఇక్కడికి పార్టీ అగ్రనేతలను తీసుకొచ్చే ఎ÷-లాన్ చేస్తోంది. ఈ నెల 24న బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేశ్ నామినేషన్ వేయనుండగా, కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వస్తారని అందరూ భావించగా, ఆయన పర్యటన రద్దయినట్లు తెలిసింది. దీంతో 25న కేంద్ర హోం మంత్రి అమిత్ షాను ఇక్కడికి తీసుకొచ్చేందుకు నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు ఈ నెల 27న ప్రధాని నరేంద్ర మోదీ హైదరాబాద్ కు రానుండగా, ఆయనను వరంగల్ కు తీసుకురావాలని ఇక్కడి నాయకులు భావిస్తున్నారు.

# మెదక్ గెలుపు లక్ష్యంగా హరీష్ ప్రచారం

**- పాగా వేయాలని కాంగ్రెస్ ఎత్తులు**

**- ప్రచారంలో దూసుకుపోతున్న రఘునందన్**





**మెదక్,ఏప్రిల్22:** మెదక్ లోక్‌సభతో పాటు, జహీరాబాద్ లోక్‌సభ గెలుపుపై సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ప్రత్యేక దృష్టి పెట్టారు. ఆయన ఈ రెండు సీట్లను గెలిపించుకునే లక్ష్యంతో పగలనక, రాత్రనక కష్టపడుతున్నారు. ఈ రెండు స్థానాలు ప్రతిష్టాత్మకంగా మారడంతో ప్రచార హోరు పెంచారు. సిద్దిపేట జిల్లా నుంచే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తుండడంతో పోలింగ్ రోజు తమ అభ్యర్థికే ఓట్లు పడే విధంగా ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే మూడు నియోజకవర్గాలకు ప్రత్యేకంగా ఇన్ చార్జిలను నియమించడమే కాకుండా మండల స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి సమావేశాలు నిర్వహిస్తు న్నారు. యూత్, స్టూడెంట్, సోషల్ మీడియా విభాగాలకు దిశానిర్దేశంచేస్తున్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో 18.12 లక్షల ఓటర్లుండగా వీరిలో అత్యధికంగా బీసీ వర్గాలే ఉన్నాయి. నియోజకవర్గంలోని ఏడు సెగ్మెంట్లలో బీసీ వర్గాలకు చెందిన ఓటర్లు దాదాపు ఆరు లక్షల పై చిలుకు ఉండడంతో అభ్యర్థులందరూ వారిపై ఫోకస్ పెడుతున్నారు. ఇందులో ముదిరాజ్ వర్గానికి అత్యధిక ఓట్లుండడంతో వారి మద్దతు పొందేందుకు అన్ని పార్టీలు ప్రయత్నం చేస్తున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థిగా ముదిరాజ్ వర్గానికి చెందిన నీలం మధు బరిలో నిలవడంతో ఆ పార్టీ నేతలు దీన్నే ప్రచార అస్త్రంగా మలుచుకుని ప్రజల్లోకి వెళ్తున్నారు.అలాగే కాంగ్రెస్ కూడా మెదక్ ఎంపి స్థానంపై ప్రత్యే దృష్టి పెట్టింది. బీఆర్ఎస్ కంచుకోటగా ఉన్న సిద్దిపేట జిల్లాపై కాంగ్రెస్ కూడా దృష్టి పెట్టింది. మెదక్ పార్లమెంట్ పరిధిలో ఉన్న సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక అసెంబ్లీ సెగ్మెంట్లను గత ఎన్నికల్లో బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. ఈ మూడు సెగ్మెంట్లలో అధికంగా ఓట్లను పొందిన బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల్లో సైతం విజయానికి బాటలు వేయాలని ప్రయత్నిస్తోంది. మరోవైపు కాంగ్రెస్ సైతంఈఎన్నికల్లో ఎక్కువగా ఓట్లు సాధించడానికి పావులు కదుపుతోంది. ఇన్‌చార్జి మంత్రి కొండా సురేఖతో పాటు ముఖ్య నేతలు సమావేశాలు నిర్వహిస్తున్నారు.బీసీల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన విషయాన్ని బీఆర్ఎస్ నేతలు ప్రచారాల్లో ప్రస్తావిస్తూ ఓట్లు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఓబీసీ బిడ్డను మూడోసారి దేశానికి ప్రధాని చేయాలని బీజేపీ అభ్యర్థిస్తోంది. సిద్దిపేట నియోజకవర్గానికి మాజీ ఎమ్మెల్యే, మైనంపల్లి హన్మంతరావుకు బాధ్యతలు అప్పగించారు.

# పోస్టల బ్యాలెట్ గడవువు 26 వరకు పొడిగింపు

**అమరావతి,ఏప్రిల్22:** ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు వారి పోస్టల్ బ్యాలెట్ ఫారమ్ నెంబరు 12ను సమర్పించే తేదీని ఈ నెల 26 వరకు పొడిగించినట్లు సిఇఒ ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 22 వరకు పోస్టల్ బ్యాలెట్ సమర్పించేందుకు చివరి తేదీ అనే ప్రచారంతో ఉద్యోగుల్లో ఆందోళన మొదలైంది. ఇప్పటి వరకు చాలా మందికి పోస్టల్ బ్యాలెట్లు అందక పోవడం, ఏ జిల్లాలో ఓటు వేయాలో లేదా ఏ నియోజకవర్గంలో సమర్పించాలో తెలియక చాలా మంది ఉద్యోగుల్లో అయోమయం నెలకొంది. ఈ నేపథ్యంలో సిఇఒ ఈ విషయంపై స్పష్టతనిచ్చారు. ఉద్యోగులు ఎక్కడ పనిచేస్తుంటే అక్కడే ఫారం-12ను పూర్తి చేసి, అక్కడే సమర్పించాల్సి ఉంటుంది.

# అకాల వర్షాలతో పంటలకు నష్టం

**త్వరలోనే పరిహారం చెల్లిస్తామన్న మంత్రి తుమ్మల**

**హైదరాబాద్,,ఏప్రిల్22:**రాష్ట్రవ్యాప్తంగా గడిచిన రెండు రోజుల్లో కురిసిన అకాల వర్షాలతో 3,120 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రాథమికంగా అంచనా వేసింది. ఈమేరకు ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. వర్షాలతో జరిగిన పంట నష్టంపై అధికారులు సర్వే చేస్తున్నారని, నివేదికలు అందిన వెంటనే నష్టపరిహారం పంపిణీ చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతుల వారీగా సర్వే చేసి తక్షణమే నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు. గత మార్చి నెలలో కురిసిన వడగండ్ల వానలతో జరిగిన పంట నష్టంపై సర్వే పూర్తయిందని, రైతులకు నష్టపరిహారం పంపిణీ చేయటానికి ఎన్నికల సంఘం అనుమతి కోరినట్లు తెలిపారు. ఇంతవరకు అనుమతి రాలేదని, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని... మరోమారు కేంద్ర ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేస్తామని ఒక ప్రకటనలో తెలిపారు కాగా వానాకాలం సీజన్‌కు సరఫరాచేసే పచ్చిరొట్ట విత్తనాల టెండర్ల నిర్వహణకు అనుమతి ఇచ్చినందుకు ఎన్నికల సంఘానికి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు.నారాయణపేట, నాగర్‌కర్నూల్, కామారెడ్డి, నిజామాబాద్, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట జిల్లాల్లో 2,200 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు వ్యవసాయశాఖ అధికారులు తమ నివేదికలో పేర్కొన్నారు. వరి, మొక్కజొన్నతోపాటు ఉద్యాన పంటలు కూడా దెబ్బతిన్నట్లు తెలిపారు. రంగారెడ్డి, నిర్మల్, జనగామ జిల్లాల్లో కురిసిన అకాల వర్షాలకు 920 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు మరో నివేదికలో పేర్కొన్నారు. అంటే రెండు రోజుల్లో కలిపి 3,120 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అధికారులు ప్రభుత్వానికి సమాచారం ఇచ్చారు.

# గ్రాండ్‌మాస్టర్ డి గుకేశ్ చారిత్రక విజయం

టొరంటోలో జరిగిన క్యాండిడేట్స్ చెస్ టోర్నమెంట్‌లో భారత్‌కు చెందిన 17 ఏళ్ల గ్రాండ్‌మాస్టర్ డి గుకేశ్ విజయం సాధించి చరిత్ర సృష్టించాడు. ప్రపంచ టైటిల్ కోసం సవాలు విసిరిన అతి పిన్న వయస్కుడైన ఆటగాడిగా నిలిచాడు. ఇప్పుడు ప్రపంచ ఛాంపియన్ టైటిల్ కోసం చైనాకు చెందిన డింగ్ లిరెన్‌తో తలపడనున్నాడు. గుకేశ్ కంటే ముందు 1984లో రష్యా ఆటగాడు గ్యారీ కాస్పరోవ్ ఈ టోర్నమెంట్‌ను 22 ఏళ్ల అతి పిన్న వయసులో గెలుచుకున్నాడు. ప్రపంచ ఛాంపియన్ టైటిల్ కోసం గుకేశ్ చైనాకు చెందిన డింగ్ లిరెన్‌తో పోరాడనున్నాడు. అయితే ఈ మ్యాచ్ ఎప్పుడు, ఎక్కడ జరుగుతుందనేది మాత్రం ప్రకటించలేదు. టోర్నీలో గుకేశ్14కి 9 పాయింట్లు సాధించి టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. టోర్నీలో తన చివరి మ్యాచ్‌లో అమెరికాకు చెందిన హికారు నకమురాతో డ్రా ఆడాడు. దీంతో అతని మార్కులు 8.5 నుంచి 9కి పెరిగాయి. అదే సమయంలో, అతను ఫ్రాన్స్‌కు చెందిన ఫిరోజా అలిరెజాను ఓడించడం ద్వారా తన పాయింట్లను 8.5కి పెంచుకున్నాడు. అలీరెజా ఓటమితో, గుకేష్ టోర్నమెంట్‌లో నెపోమ్నియాచి, నకమురా, అమెరికాకు చెందిన ఫాబియానో కరువానాపై హాఫ్ పాయింట్ ఆధిక్యం సాధించాడు. ఈ టోర్నీ గెలిచిన రెండో భారతీయుడు గుకేశ్ రికార్డ్ నెలకొల్పాడు. అతనికి ముందు ఐదుసార్లు ప్రపంచ ఛాంపియన్ విశ్వనాథన్ ఆనంద్ 2014లో ఈ టోర్నీని గెలుచుకున్నాడు. అప్పుడు అతని వయస్సు 45 సంవత్సరాలు. విజయం అనంతరం గుకేశ్ మాట్లాడుతూ.. 'నేను చాలా సంతోషంగా ఉన్నాను. నేను ఆ ఉత్తేజకరమైన గేమ్‌ను చూస్తున్నాను (ఫ్యాబియో కరువానా, ఐయోన్ నెపోమ్నియాచ్చి మధ్య),



అప్పుడు నేను నా సహోద్యోగి (గ్రిగరీ గజెవ్‌స్కీ)తో కలిసి నడకకు వెళ్లానంటూ చెప్పుకొచ్చాడు. అది సహాయపడిందని నేను భావిస్తున్నాను అంటూ తెలిపాడు. ఆసియా క్రీడల్లో రజతం సాధించిన జట్టులో సభ్యుడైన గుకేశ్.. గతేడాది చైనాలో జరిగిన హాంగ్‌జౌ ఆసియా క్రీడల్లో రజత పతకం సాధించాడు. 2015లో ఆసియా స్కూల్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో అండర్-9 టైటిల్‌ను గెలుచుకోవడం ద్వారా గుకేశ్ క్యాండిడేట్ మాస్టర్‌గా నిలిచాడు. గుకేశ్ ఇప్పటివరకు 5 గోల్డ్ ఏషియన్ యూత్ ఛాంపియన్‌షిప్‌లను గెలుచుకున్నాడు. 2019లో, అతను భారతదేశపు అతి పిన్న వయస్కుడిగా, ప్రపంచంలో రెండవ అతి పిన్న వయస్కుడైన గ్రాండ్‌మాస్టర్ అయ్యాడు. ఈ ఘనత సాధించిన గుకేశ్‌ను దేశ ప్రధాని నరేంద్ర మోదీ అభినందించారు. టొరంటోలో జరిగిన అభ్యర్థుల చెస్ టోర్నమెంట్‌లో గుకేశ్ విజయం అతని ప్రతిభను, అంకితభావాన్ని తెలియజేస్తుందని అంటూ ప్రధానమంత్రి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అతని ఆట లక్షలాది మందికి స్ఫూర్తినిస్తుందని తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచినందుకు 88,500 యూరోల (సుమారు రూ. 78.5 లక్షలు) నగదు బహుమతిని కూడా అందుకున్నాడు విశ్వనాథన్ ఆనంద్. అభ్యర్థులకు మొత్తం ప్రైజ్ మనీ 5,00,000 యూరోలు. ట్విటర్‌లో యువ ఆటగాడికి అభినందనలు తెలుపుతూ విశ్వనాథన్ ఆనంద్, 'పిన్నవయస్కుడైన ఛాలెంజర్‌గా నిలిచినందుకు డి గుకేష్‌కు అభినందనలు. మీరు సాధించినందుకు చాలా గర్వంగా ఉంది. క్లిష్ట పరిస్థితులను ఎలా నిర్వహించారో నేను వ్యక్తిగతంగా చాలా గర్వపడుతున్నాను. ఈ క్షణం ఆనందించండి.' అంటూ ట్వీట్ చేశాడు. గుకేష్ డి పూర్తి పేరు దోమరాజు గుకేష్. అతను చెన్నై నివాసి. గుకేశ్ 7 మే 2006న చెన్నైలో జన్మించాడు. అతను 7 సంవత్సరాల వయస్సు నుంచి చెస్ ఆడటం ప్రారంభించాడు. తొలుత భాస్కర్ నాగయ్య శిక్షణ ఇచ్చాడు. నాగయ్య అంతర్జాతీయ స్థాయి చెస్ ఆటగాడు. చెన్నైలో హెూమ్ చెస్ ట్యూటర్. ఆ తర్వాత, విశ్వనాథన్ ఆనంద్ ఆట గురించి సమాచారం ఇవ్వడంతో పాటు గుకేష్‌కు కోచింగ్ ఇచ్చాడు. గుకేష్ తండ్రి డాక్టర్, తల్లి వృత్తిరీత్యా మైక్రోబయాలజిస్ట్.

## 2 బంతుల్లోనే కేకేఆర్‌కు రూ.25 కోట్ల మజా ఇచ్చాడు

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ విజయం సాధించింది. ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో భారీ స్కోరు నమోదైంది. ఇరు జట్ల నుంచి పరుగులు వెల్లువెత్తాయి. ఓటమిని అంగీకరించడానికి ఎవరూ సిద్ధంగా లేరు. మ్యాచ్ ఫలితం కూడా చూపిస్తుంది. ఇక్కడ విజయానికి, ఓటమి మధ్య వ్యత్యాసం కేవలం 1 పరుగు మాత్రమే. ఈ విజయంలో %ఖఖ=% హీరో ఆండ్రీ రస్సెల్ 1 పరుగు స్వల్ప తేడాతో విజయాన్ని తన జట్టుకు అందించాడు. కానీ, ఆఖరి 2 బంతుల్లో ఆర్‌సీబీని ఏడిపించేంత పని చేసి, దాదాపు రూ.25 కోట్లకు కేకేఆర్‌ను నిజమైన మ్యాచ్ విన్నర్‌గా మార్చేశాడు. మేం మిచెల్ స్టార్క్ గురించి మాట్లాడుతున్నాం. %ఖూా% 2024లో అతని ప్రదర్శనను దేశ మీడియా విశ్లేషించింది. అది అతనికి %ణ%-గ్రేడ్ ఇచ్చింది. కానీ, ఈ %ణ%-గ్రేడ్ క్రికెటర్ నిజంగా %=జదీ% గెలుపును అడ్డుకున్నాడు. %ఖూా% 2024లో నిరంతరం విమర్శలకు గురవుతున్న అతని బౌలింగ్ ఆధారంగా మిచెల్ స్టార్క్ ఇలా చేశాడు. ఎందుకంటే స్టార్క్‌ను అత్యంత ఖరీదైన రూ. 24.75 కోట్లకు %ఖఖ=% కొనుగోలు చేసింది. అయితే అతని పనితీరు కూడా అంతగా పేలవంగా ఉంది. మిచెల్ స్టార్క్ ఇప్పటివరకు ఆడిన 7 మ్యాచ్‌ల్లో 48 కంటే ఎక్కువ సగటుతో 6 వికెట్లు మాత్రమే తీయగలిగాడు. %=జదీ%తో జరిగిన %ఖూా% 2024 36వ మ్యాచ్‌లో కూడా, మిచెల్ స్టార్క్ మొత్తం బౌలింగ్ పనికిరాకుండా పోయింది. కేవలం 3 ఓవర్లలో 55 పరుగులు ఇచ్చి ఒక్క వికెట్ మాత్రమే తీశాడు. అతని ఎకానమీ రేట్ కూడా అతని జట్టులోని ఇతర బౌలర్ల కంటే అధ్వాన్నంగా ఉంది. కానీ, చివరి ఓవర్ బౌలింగ్ చేస్తున్నప్పుడు చివరి రెండు బంతుల్లో తన అనుభవంతో మ్యాచ్‌ను %ఖఖ=% బ్యాగ్‌లో ఉంచాడు. మ్యాచ్ చివరి 2 బంతుల్లో %=జదీ% విజయానికి 3 పరుగులు అవసరం. అంతకుముందు ఒక బంతికి స్టార్క్‌ను సిక్సర్ కొట్టిన కర్ణ్ శర్మ స్ట్రైక్‌లో ఉన్నాడు. ఈ మ్యాచ్ మొత్తంలో స్టార్క్ బౌలింగ్ వేసిన తీరును చూస్తుంటే 2 బంతుల్లో 3 పరుగులు రావాల్సిందే అనిపించింది.

# కోహ్లీకి భారీగా ఫైన్..



ప్రస్తుతం జరుగుతున్న ఐపిఎల్ 2024 సీజన్ లో భాగంగా ఆదివారం రాత్రి కలకత్తా నైట్ రైడర్స్ తో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడిన విషయం తెలిసిందే. అయితే ఈ మ్యాచ్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ ఆటగాడైన విరాట్ కోహ్లీకి భారీగా ఫైన్ పడింది. అంపైర్లతో గొడవ నేపథ్యంలో భాగంగా విరాట్ కోహ్లీకి ఈ ఫైన్ వేధించబడింది. అంపైర్స్ తో గొడవ ఐపీఎల్ లో నిబంధనలో భాగంగా విరాట్ కోహ్లీకి మ్యాచ్ ఫీజులో ఏకంగా 50% ఫైన్ విధించింది బిసిసిఐ. ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్ లో విరాట్ కోహ్లీ ఐపిఎల్ నియమావళిని ఉల్లంఘించినట్లు మ్యాచ్ రిఫరీ బిసిసిఐకు నివేదనను అందించాడు. దాంతో ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకున్నబీసీసీఐ.. కోహ్లీ చేసిన తప్పిదంకు గాను ఏకంగా మ్యాచ్ ఫీజులో 50% కోత విధించింది. ఇకపోతే ఈ విషయాన్ని కోహ్లీ కూడా ఒప్పుకోవడంతో మొదటి స్థాయి పొరపాటు కింద కోహ్లీకి మ్యాచ్ ఫీజులో సగం మ్యాచ్ ఫీజ్ ను జరిమానగా విధించారు. ఇకపోతే ఈ మ్యాచ్లో విరాట్ కోహ్లీ కాస్త వివాదాస్పద రీతిలో అవుట్ అవ్వడం ఇందుకు కారణం. భారీ లక్ష్య చేదనలో భాగంగా విరాట్ కోహ్లీ ఆడుతుండగా 18 పరుగులతో ఉన్న సమయంలో హర్షిత్ రానా బౌలింగ్ లో అతనికి రిటర్న్ క్యాచ్ ఇచ్చి వెనుతిరిగాడు. అయితే ఆ బాల్ హై ఫుల్ టాస్ బంతిని నోబెల్ ఇవ్వకపోవడంతో విరాట్ కోహ్లీ నేరుగా గ్రౌండ్ అంపైర్ తో గొడవకు దిగడంతో ఈ తతంగం నడిచింది. విరాట్ కోహ్లీ బాల్ ను నోబాల్ గా ప్రకటించాలని చెప్పిన దానికి వారు అంగీకరించలేదు. దాంతో అంపైర్ పై విరాట్ అసహనం వ్యక్తం చేయడంతో చివరకు మ్యాచ్ ఫీజు కోత పడింది. ఇక ఈ మ్యాచ్ లో కలకత్తా నైట్ రైడర్స్ కేవలం ఒక్క పరుగుతో ఆర్సిబి జట్టు పై విజయం సాధించింది.

# చెరో రూ. 12 లక్షలు కట్టండి..

### ఆర్సీబీ, పంజాబ్ కెప్టెన్లకు బీసీసీఐ షాక్



ఐపీఎల్ 17వ ఎడిషన్‌లో ఆర్సీబీ ప్రయాణం లీగ్ దశలోనే ముగిసింది. ఆదివాకం %ఖఖ=%తో తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో %=జదీ% కేవలం ఒక్క పరుగు తేడాతో ఓటమి పాలైంది. దీంతో కప్ గెలవాలన్న ఆర్సీబీ కల మళ్లీ కలగానే మిగిలిపోయింది. లీగ్ దశలోనే నిష్క్రమించి షాక్ లో ఉన్న ఆర్సీబీకి ఇప్పుడు మరో భారీ షాక్ తగిలింది. %ఖఖ=%తో జరిగిన మ్యాచ్‌లో %ఖూా% నిబంధనలను ఉల్లంఘించినందుకు %=జదీ% కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్‌కు %దీజజ×% జరిమానా విధించింది. అతనితో పాటు నిన్న జరిగిన మరో మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో పంజాబ్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన సామ్ కరణ్ కూడా ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు జరిమానా చెల్లించాల్సి వచ్చింది. కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆర్‌సీబీ సమయానికి ఓవర్‌లను పూర్తి చేయలేకపోయింది. అందుకే చివరి ఓవర్‌లో 30 యార్డ్ సర్కిల్ వెలుపల కేవలం 4 ఫీల్డర్‌లకు మాత్రమే అనుమతించాల్సి వచ్చింది. మ్యాచ్ తర్వాత స్లో ఓవర్ రేట్ కారణంగా ఫాఫ్ డు ప్లెసిస్‌కి బీసీసీఐ రూ.12 లక్షల జరిమానా విధించింది. ఇక పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో శిఖర్ ధావన్ గైర్హాజరీలో జట్టుకు సారథ్యం వహించిన సామ్ కరణ్ అంపైర్ నిర్ణయంపై అభ్యంతరం వ్యక్తం చేసినందుకు అతని మ్యాచ్ ఫీజులో 50 శాతం కోత విధించారు. ఈ ఎడిషన్‌లో స్లో ఓవర్ నిబంధనలను ఉల్లంఘించినందుకు శిక్ష పడిన ఐపీఎల్ జట్ల కెప్టెన్ల సంఖ్య 8కి చేరుకుంది. ఫాఫ్ డుప్లెసిస్ కంటే ముందు 7 మంది భారతీయ కెప్టెన్లు ఈ పెనాల్టీని ఎదుర్కొన్నారు.

### జనరేటివ్ ఏఐ కోసం కాగ్నిజెంట్-మైక్రోసాఫ్ట్

# మధ్య సహకార ఒప్పందం..!

టెక్నాలజీ రంగంలో సంచలన మార్పులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కేంద్రం అవుతున్నది. ఓపెన్ ఏఐ ఆధ్వర్యంలో వచ్చిన ఏఐ చాట్‌బోట్ చాట్‌జీపీటీతో అన్ని టెక్నాలజీ సంస్థలు దానిపై దృష్టిని కేంద్రీకరించాయి. తాజాగా అమెరికా ఐటీ దిగ్గజం కాగ్నిజెంట్.. జనరేటివ్ ఏఐ, కోపైలట్స్ టూల్స్ అభివృద్ధిపై మైక్రోసాఫ్ట్ కార్పొరేషన్‌తో భాగస్వామ్యాన్ని విస్తరిస్తామని తెలిపింది. జనరేటివ్ ఏఐ, కోపైలట్ టూల్స్ వినియోగంలో రెండు సంస్థల ఉద్యోగుల మధ్య అనుభవాలను పెంపొందిస్తామని, తద్వారా ఇండస్ట్రీలోనే ఇన్నోవేషన్ వేగవంతం చేస్తామని తెలిపింది. వ్యూహాత్మక వ్యాపార పరివర్తనకు వాస్తవ రూపం ఇచ్చేందుకు క్లయింట్ల సేవల్లో జనరేటివ్ ఏఐ ఆపరేషనలైజ్ చేయడానికి, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సర్వీసుల్లో ఉద్యోగులకు చేయూతనిచ్చేందుకు మైక్రోసాఫ్ట్ కో-పైలట్, కాగ్నిజెంట్ అడ్వైజరీ మధ్య భాగస్వామ్య ఒప్పందం ఉపకరిస్తుందని తెలిపింది. ఇందుకోసం లక్ష కోట్ల డాలర్ల నిధులు పెట్టుబడి పెట్టేందుకు సిద్ధమని కాగ్నిజెంట్ తెలిపింది. ఈ రెండు సంస్థల మధ్య భాగస్వామ్య ఒప్పందంతో భారత్‌కు కూడా లబ్ధి చేకూరుతుందని వెల్లడించింది. 2025 నాటికి భారత్ జీడీపీలో ఏఐ వాటా 450-500 బిలియన్ డాలర్లకు చేరుతుందని తెలిపింది. ఇది ఐదు లక్షల కోట్ల డాలర్ల అమెరికా జీడీపీ లక్ష్యంలో పది శాతం అని వివరించింది. రెండు సంస్థల మధ్య భాగస్వామ్యం ప్రకారం తన అసోసియేట్స్ కోసం 25 వేల మైక్రోసాఫ్ట్ 365 కోపైలట్ సీట్లను కాగ్నిజెంట్ కొనుగోలు చేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా తమ 2000 క్లయింట్లకు సేవలందించేందుకు మైకోసాఫ్ట్ 365 కోపైలట్‌లో పని చేసేందుకు 500 సేల్స్ కోపైలట్ సీట్లు, 500 సర్వీసెస్ కోపైలట్ సీట్లను నియమిస్తుంది.




# మే 2న వివో వీ30ఈ లాంచ్

### ధర, స్పెసిఫికేషన్స్ వివరాలివే..!



వచ్చే నెల తొలి వారంలో భారత్‌లో మరో స్మార్ట్‌ఫోన్‌ను లాంఛ్ చేయనున్నట్టు వివో వెల్లడించింది. కంపెనీ ఇటీవలే బడ్జెట్ వివో టీ3ఎక్స్ స్మార్ట్‌ఫోన్‌ను భారత్ మార్కెట్లో లాంఛ్ చేసింది. ఇక అప్‌కమింగ్ స్మార్ట్‌ఫోన్ వివో వీ30ఈ విసిరీస్ లైనప్ వివో వీ30, వివో వీ30 ప్రొ స్మార్ట్‌ఫోన్‌ల సరసన నిలవనుంది. గత ఏడాది ఆగస్ట్‌లో లాంఛ్ అయిన వివో వీ29ఈకి కొనసాగింపుగా వివో వీ30ఈ భారత్ మార్కెట్‌లోకి గ్రాండ్ ఎంట్రీ ఇవ్వనుంది. లేటెస్ట్ వివో స్మార్ట్‌ఫోన్ మే 2 మధ్యాహ్నం 12 గంటలకు లాంఛ్ కానుందని కంపెనీ తెలిపింది. లాంఛ్‌కు ముందు స్మార్ట్‌ఫోన్ ఫీచర్లకు సంబంధించి పలు వివరాలు లీక్ అయ్యాయి. ఇక వివో వీ30ఈ ధరను వివో ఇప్పటివరకూ అధికారికంగా వెల్లడించలేదు. వివో వీ29ఈ రూ. 26,999 నుంచి రూ. 28999 మధ్య అందుబాటులో ఉండటంతో వివో వీ30ఈ ఇంచుమించు ఈ ధరకు అటూఇటుగా అందుబాటులో ఉండే అవకాశం ఉంది. ఇక వివో వీ30ఈ ఫ్లిప్‌కార్ట్, వివో.కాంతో పాటు కంపెనీ ఆఫ్‌లైన్ అధీకృత భాగస్వాముల వద్ద లభించనుంది. ఈ స్మార్ట్‌ఫోన్ ఫీచర్ల విషయానికి వస్తే..వీ30ఈ సర్క్యులర్ కెమెరా సెటప్‌తో డ్యూయల్ లెన్సెస్, ఫ్లాష్ ల్యుమినస్ రింగ్‌తో కస్టమర్ల ముందుకు రానుంది. కర్వ్‌డ్ 3డీ డిస్‌ప్లే, స్లిమ్ ప్రొఫైల్, 5500ఎంఏహెచ్ బ్యాటరీ సామర్ధ్యంతో థిన్నెస్ట్ ఫోన్‌గా వివో వీ30ఈ ఆకట్టుకుంటుందని చెబుతున్నారు. రియర్ కెమెరా కోసం ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్‌తో కూడిన సోనీ ఐఎంఎక్స్882 సెన్సర్, ఐకానిక్ ఆరా లైట్ ఫీచర్‌తో ఈ ఫోన్ రానుంది. ఇక వీ30ఈ బ్లూగ్రీన్, బ్రౌన్ రెడ్ కలర్ వేరియంట్స్‌తో కస్టమర్లను ఆకట్టుకుంటుందని చెబుతున్నారు.

### మార్కెట్ అంచనాలు బ్రేక్.. జియో మార్చి త్రైమాసికం

# నికర లాభంలో 13 శాతం గ్రోత్..!




దేశంలోకెల్లా అతిపెద్ద టెలికం సంస్థ రిలయన్స్ జియో ఇన్ఫోకామ్.. 2023-24 ఆర్థిక సంవత్సరం మార్చి త్రైమాసికం ఆర్థిక ఫలితాల్లో రూ.5,337 కోట్ల నికర లాభం గడించింది. 2022-23 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది 13 శాతం ఎక్కువ. నికర లాభంలో మార్కెట్ వర్గాల అంచనాలను బ్రేక్ చేసింది. మార్కెట్ వర్గాలు.. రిలయన్స్ జియో రూ.5330 కోట్ల నికర లాభం గడిస్తుందని అంచనా వేశాయి. అయితే ఆదాయం రూ.26 వేల కోట్లు ఉంటుందని భావించినా రూ.25,959 కోట్లకు పరిమితమైంది. 2023-24 డిసెంబర్ త్రైమాసికంలో రిలయన్స్ జియో నికర లాభం రూ.4,717 కోట్లు. గత ఆర్థిక సంవత్సర మూడో త్రైమాసికంతో పోలిస్తే చివరి త్రైమాసికంలో రిలయన్స్ జియో నికర లాభం 2.4 శాతం పెరిగింది. మరోవైపు 2022-23 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే గత ఆర్థిక సంవత్సరం మార్చి త్రైమాసికంలో రిలయన్స్ జియో ఆపరేషన్ల ద్వారా సంపాదించిన ఆదాయం 11 శాతం పెరిగింది. 2022-23 మార్చి త్రైమాసికంలో రూ.23,394 కోట్ల ఆదాయం లభించింది. 2023-24 డిసెంబర్ త్రైమాసికంలో రూ.25,368 కోట్లతో 2.3 శాతం గ్రోత్ నమోదు చేసుకున్నది.

# జొమాటో కీలక నిర్ణయం

### 25 శాతం ప్లాట్ ఫామ్ ఫీజు పెంపు.. ఇక ఆ సర్వీసుకు రారాం..!




ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ 'జొమాటో ఫుడ్ డెలివరీ ఫీజు 25 శాతం పెంచింది. ప్రతి ఫుడ్ ఆర్డర్ మీద రూ.5 చొప్పున పెంచుతున్నట్లు ప్రకటించింది. పెంచిన ఫీజు ఈ నెల 20 నుంచే అమల్లోకి వచ్చింది. ఢిల్లీ-దేశ రాజధాని ప్రాంతం (ఎన్సీఆర్), బెంగళూరు, ముంబై, హైదరాబాద్, లక్నో వంటి నగరాల్లో కస్టమర్ల నుంచి పెంచిన ఫీజు వసూలు చేస్తున్నది. మరో ఫుడ్ డెలివరీ ప్లాట్ ఫామ్ 'స్విగ్గీ ' సైతం ఒక్కో ఆర్డర్ డెలివరీకి రూ.5 చొప్పున పెంచి వసూలు చేస్తున్నది. ఇంతకుముందు డిసెంబర్ 31న ఒక్కో ఆర్డర్ మీద ప్లాట్ ఫామ్ ఫీజు తాత్కాలికంగా రూ.9లకు పెంచి వసూలు చేసింది. గతేడాది ఆగస్టులో మొదటిసారి జొమాటో తన ప్లాట్ ఫామ్ ఫీజు అమల్లోకి తెచ్చింది. ప్రారంభంలో ప్రతి ఆర్డర్ మీద రూ.2 చొప్పున వసూలు చేసిన జొమాటో.. గత అక్టోబర్ నెలలో రూ.3, జనవరిలో రూ.4లకు పెంచేసింది. ఇప్పుడు తాజాగా ప్లాట్ ఫామ్ ఫీజు రూ.5 చేసింది. ఫుడ్ డెలివరీ యాప్స్ సాధారణంగా ఫుడ్, డెలివరీ చార్జీ వసూలు చేస్తాయి.

# రామ్‌చరణ్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవాలని ఉంది

## బాలీవుడ్ నటి, మాజీ ప్రపంచ సుందరి మానుషి చిల్లర్



ఆపరేషన్ వాలెంటైన్'తో తెలుగువారికి పరిచయమైన బాలీవుడ్ నటి, మాజీ ప్రపంచ సుందరి మానుషి చిల్లర్. ప్రస్తుతం బాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులు చేస్తున్న ఆమె .. రామ్‌చరణ్‌ను తాను ఎంతగానో అభిమానిస్తున్నట్లు చెప్పారు. 'చరణ్ అంటే నాకెంతో ఇష్టం. డ్యాన్స్ అద్భుతంగా ఉంటుంది. ఎప్పటి నుంచో ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవాలని అనుకుంటున్నా. నా తదుపరి తెలుగు సినిమా ఆయనతోనే ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. 'బడే మియా ఛోటే మియా' కోసం వయసులో తనకంటే 30 ఏళ్లు పెద్దవాడైన అక్షయ్ కుమార్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడంపై ఆమె స్పందించారు. 'ఈ విషయంపై ప్రతి ఒక్కరికీ విభిన్న అభిప్రాయాలు ఉన్నాయి. వయసులో పెద్దవారైన పలువురు స్టార్ హీరోలతో కలిసి నటించడానికి నాకు ఎలాంటి ఇబ్బంది లేదు. ఎందుకంటే, స్టార్స్‌తో స్క్రీన్ షేర్ చేసుకున్నప్పుడు ఎక్కువ మంది ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించవచ్చు. అక్షయ్ కుమార్ సూపర్ స్టార్. ఆయనతో వర్క్ చేయడాన్ని నేనెంతగానో ఎంజాయ్ చేశా. ఎంతోమంది ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవాలనుకుంటారు. కొంతమందికి మాత్రమే ఆ అవకాశం లభిస్తుంది. తమ చిత్రాల్లోకి నటీనటులుగా ఎవరిని తీసుకోవాలనేది పూర్తిగా దర్శకుల నిర్ణయం. కాబట్టి దాని గురించి నేను పెద్దగా మాట్లాడాలనుకోవడం లేదు. అగ్ర నటులతోనే కాకుండా యువ హీరోల చిత్రాల్లోనూ నటించాలనుకుంటున్నా' అని ఆమె తెలిపారు. 2017లో మిస్ వరల్డ్ కిరీటాన్ని గెలుచుకున్నారు మానుషి చిల్లర్. అక్షయ్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన 'సామ్రాట్ పృథ్వీరాజ్'తో ఆమె తెరంగేట్రం చేశారు. 'ది గ్రేట్ ఇండియన్ ఫ్యామిలీ', 'ఆపరేషన్ వాలెంటైన్' చిత్రాల్లో నటించారు. సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించిన 'కబీర్ సింగ్'లో హీరోయిన్‌గా తొలుత తనకే అవకాశం వచ్చిందని.. కొన్ని అనివార్య కారణాల వల్ల ఆ ప్రాజెక్ట్ వదులుకున్నట్లు తెలిపారు.

# శరవేగంగా విశ్వంభర షూటింగ్

## సంక్రాంతికి విడుదల చేసేలా ప్లాన్



చిరంజీవి కథానాయకుడిగా వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న సోషియో ఫాంటసీ మూవీ 'విశ్వంభర' శరవేగంగా చిత్రీకరణ జరుగుతోన్న ఈ చిత్రానికి సంబంధించిన ఓ వార్త ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతోంది. 'భారీ సెట్‌లో యాక్షన్ ఎపిసోడ్ షూటింగ్ పూర్తయింది. 26 రోజుల పాటు జరిగిన ఈ షెడ్యూల్‌లో ఇంటర్వెల్ ఫైటింగ్ సీన్స్‌ను చిత్రీకరించారు. ఇందుకోసం 54 అడుగుల హనుమాన్ విగ్రహాన్ని రూపొందించారు. ఈ సన్నివేశం సినిమాకే అదనపు ఆకర్షణ కానుంది. యాక్షన్ కొరియోగ్రాఫర్లు రామ్ లక్ష్మణ్ పర్యవేక్షణలో దీన్ని చిత్రీకరించారు. హైలెవెల్ వీఎఫ్‌ఎక్స్‌లతో ఫాంటసీ ప్రపంచాన్ని సృష్టించారు' అని సినీ వర్గాల వెల్లడించాయి. ఇటీవల హనుమాన్ విగ్రహం వద్ద చిరు దిగిన ఫొటోలు కూడా సోషల్ మీడియాలో వైరలైన సంగతి తెలిసిందే. ఇది సినిమాలో ఎలా ఉంటుందా అని అభిమానులు ఎదురుచూస్తున్నారు. సోషియో ఫాంటసీ అడ్వెంచర్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతున్న 'విశ్వంభర' వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 10న విడుదల కానుంది. 18 ఏళ్ల తర్వాత చిరు-త్రిష ఈ సినిమా కోసం కలిసి నటిస్తుండడంతో దానిపై అభిమానుల్లో అంచనాలు ఏర్పడ్డాయి. విజువల్ ఎఫెక్ట్స్‌కి ప్రాధాన్యమిస్తూ రూపొందిస్తున్న ఈ చిత్రానికి కీరవాణి సంగీతం అందిస్తున్నారు. దాదాపు రూ.200 కోట్ల భారీ బ్జడెట్‌తో దీన్ని తీర్చిదిద్దుతున్నట్లు టాక్. చిరంజీవి కెరీర్‌లోనే అత్యధిక బ్జడెట్‌తో రూపొందుతున్న సినిమాగా ఇది నిలవనుంది. ఇక దీనిలో త్రిష ద్విపాత్రాభినయం చేస్తున్నట్లు టాక్. ఆమెతో పాటు సురభి, ఇషాచావ్లా తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# రజనీ చిత్రం ఫస్ట్ లుక్‌పై భారీ స్పందన



సూపర్‌స్టార్ రజనీకాంత్ సెన్సేషనల్ డైరెక్టర్ లోకేష్ కనకరాజ్ కాంబినేషన్‌లో ఒక చిత్రం తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. రజనీ 171 వ సినిమాగా రూపొందుతున్న ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ బ్యానరుపై నిర్మాత కళానిధి మారన్ భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను తెరకెక్కించనున్నారు. ఇప్పటికే ఈ చిత్ర ఫస్ట్‌లుక్‌ను నిర్మాణ సంస్థ విడుదల చేయగా, రజనీకాంత్ అభిమానులతో పాటు ప్రేక్షకుల నుంచి విశేష స్పందనను రాబట్టుకుంది. సినిమా టైటిల్‌ను విడుదల చేయనున్నట్లు లోకేశ్ తన సోషల్ మీడియాలో తెలపడంతో నెట్టింట ఇప్పుడు ఈ వార్త బాగా హల్‌చల్ అవుతోంది. తాజాగా ఈ చిత్రంలో కింగ్ నాగార్జున కీలక పాత్రలో నటించబోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం లోకేశ్ కనగరాజ్ హైదరాబాద్‌కు వచ్చి నాగార్జునకు స్టోరీ చెప్పడం, అది నచ్చి ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సామాజిక మాధ్యమాల్లో న్యూస్ చక్కర్లు కొడుతోంది. దీంతో మునుపెన్నడు చూడని మల్టీస్టారర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నట్లు సమాచారం. ఇప్పటికే రానా, దల్కర్ సల్మాన్ ఇందులో కనిపించబోతున్నట్లు తెలుస్తుండగా ఇటీవలే సీనియర్ నటి శోభన, శృతిహసన్ కూడా ఈ చిత్రంలో భాగమవుతునట్లు వార్తలు వినిపిస్తుండడంతో ఈ సినిమాపై రోజురోజుకు అంచనాలు మరింతగా పెరుగుతున్నాయి. కాగా నాగార్జున తాజాగా ధనుష్ హీరోగా రూపొందుతున్న కుబేరా సినిమాలోనూ కీలక పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే. అయితే.. ఈ చిత్రం టైమ్ ట్రావెల్ కథ అని కొందరు, లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్ చిత్రాలలోని రోలెక్స్‌కు రిలేటెడ్‌గా ఈ సినిమా ఉండబోతుందనే వార్తలు సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. ఈ సినిమాకు తంగమ్ అనే పేరు ÷నైల్ చేసినట్లు తెలుస్తోండగా జూన్‌లో ఈ సినిమా సెట్స్ పైకి వెళ్లి ఈ ఏడాది చివరకు సినిమాను విడుదల చేసేందుకు మేకర్స్ ఎ÷-టాన్ చేస్తున్నారు. అన్బరివు స్టంట్స్, అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందిస్తున్నారు. దీని తర్వాత 'ఖైదీ 2' మొదలు పెట్టనున్నట్లు గతంలో ఓ ఇంటర్వ్యూలో లోకేష్ తెలిపాడు. రజనీకాంత్ నటించిన తాజా చిత్రం ఈ వేసవిలో విడుదల కానుంది.

# శబరి నుంచి .. నా చెయ్యి పట్టుకోవే పాట విడుదల



వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన సినిమా 'శబరి తెలుగుతో పాటు తమిళ, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో మే 3న సినిమా విడుదల అవుతోంది. ఈ చిత్రాన్ని మహర్షి కూండ్ల సమర్పణలో మహా మూవీస్ పతాకంపై మహేంద్రనాథ్ కూండ్ల నిర్మించగా అనిల్ కాట్జ్ దర్శకత్వం వహించారు. చిత్రం దిడుదల దగ్గర పడుతుండడంతో ప్రచార కార్యక్రమాలు ముమ్మరం చేశారు. తాజాగా 'నా చెయ్యి పట్టుకోవే అంటూ సాగే పాటను విడుదల చేశారు. అయితే.. 'శబరి'ని పాన్ ఇండియా రిలీజ్ చేస్తున్న నేపథ్యంలో ఈ పాటను సైతం తెలుగుతో పాటు హిందీ, కన్నడ, తమిళం, మలయాళం... ఐదు భాషల్లో విడుదల చేశారు. 'శబరి'కి గోపీసుందర్ సంగీతం అందించారు. ఆయన స్వరపరిచిన బాణీకి తెలుగులో రహమాన్ సాహిత్యం అందించారు. ఈ పాటను అమృతా సురేష్ పాడగా 'శబరి మ్యూజిక్' ఛానల్ ద్వారా సాంగ్ విడుదలైంది. సినిమాలో వరలక్ష్మి శరత్ కుమార్ కుమార్తెగా నటించిన నివేక్షపై కొడైకెనాల్ కొండల్లో అందమైన ప్రదేశాల్లో ఈ పాటను తెరకెక్కించారు. తల్లీ కూతుళ్లు ఇద్దరూ విహార యాత్రకు వెళ్లే సమయంలో పాట వస్తుందని విజువల్స్ చూస్తుంటే అర్థం అవుతోంది. నా చెయ్యి పట్టుకోవే...' సాంగ్ విడుదలైన సందర్భంగా నిర్మాత మహేంద్రనాథ్ కూండ్ల మాట్లాడుతూ... 'ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలకు అద్భుతమైన స్పందన లభించిందన్నారు. వరలక్ష్మి శరత్ కుమార్ నటన చిత్రానికి ప్రధాన ఆకర్షణగా ఉండబోతోందని.. తల్లిగా ఆమె నటించిన తీరు, కుమార్తె కోసం పడే తపన ప్రతి ఒక్కరినీ కదిలిస్తుందన్నారు. వరలక్ష్మి శరత్ కుమార్ తొలిసారి ఓ ఫిమేల్ ఓరియెంటెడ్ సినిమా చేశారని. తల్లీ కుమార్తె మధ్య సన్నివేశాలు అందర్నీ ఆకట్టుకుంటయ్యాన్నారు. కథలో కీలకమైన సందర్భంలో ఈ సాంగ్ వస్తుంది. భావోద్వేగాలతో కూడిన సైకలాజికల్ థ్రిల్లర్ ఇది. మే 3న పాన్ ఇండియా స్థాయిలో భారీ ఎత్తున విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం' అని చెప్పారు.

# రావు రమేశ్ ప్రధాన పాత్రలో మరో సినిమా



తమిళ, మలయాళ, హిందీ క్యారెక్టర్ నటులు తెలుగు పరిశ్రమను ఏలుతున్న ఈ సమయంలో తెలుగు నటులు తమ ప్రాతినిధ్యాన్ని నిలబెట్టుకోవాలంటే ఎంతో కష్టపడాలి, వైవిధ్యం చూపించాలి. అలా నిలబెట్టుకున్న నటుల్లో రావు రమేష్ ని ప్రథమంగా చెప్పుకోవచ్చు. ఎంతమంది ఎన్నివిధాలుగా పోటీగా వున్నా, రావు రమేష్ తనదైన శైలిలో, తనదైన మాటలు, హావభావాలతో తెలుగు ప్రేక్షకులని రంజింపచేస్తూ, తనకుంటూ ఒక సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్నారు. అటువంటి రావు రమేష్ చిన్న పాత్రల దగ్గర నుండి, ప్రతినాయకుడిగా, క్యారెక్టర్ నటుడిగా తెలుగు ప్రేక్షకులకి ఎంతో వినోదం పంచారు, ప్రేక్షకులకి ఎంతో దగ్గరయ్యారు. అయితే ఇప్పుడు దర్శక నిర్మాతలు రావు రమేష్ ని దృష్టిలో పెట్టుకొని కథలు రాసుకుంటూ అతన్ని ప్రధాన పాత్రలో చూపించి ప్రేక్షకులకి నూటికి నూరు శాతం వినోదాన్ని అందించటానికి ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో మొదటి ప్రయత్నంగా 'మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం' సినిమా పూర్తయింది, విడుదలకి సిద్ధంగా వుంది. ఇందులో రావు రమేష్ ప్రధాన పాత్ర పోషిస్తే, లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించారు. ఆ సినిమా తరువాత దర్శకుడు మారుతి టీమ్ ప్రోడక్ట్ మరియు వానరా సెల్యూలాయిడ్ సంయుక్త నిర్మాణంలో రావు రమేష్ ప్రధాన పాత్రలో ఇంకొక సినిమా ఈరోజు ప్రారంభం అయింది. అంకిత్ కొయ్య, విశాఖ ధిమన్ ఇందులో జంటగా నటిస్తుండగా, బాల సుబ్రహ్మణ్యమ్ దర్శకుడు, ఎ విజయ్ పాల్ రెడ్డి నిర్మాత. ఈ సినిమా పేరు 'బ్యూటీ' అని పెట్టారు. ఈ చిత్ర పూజా కార్యక్రమాలు హైదరాబాద్ లోని ఫిలింనగర్ దైవ సన్నిధానంలో ఈరోజు జరిగాయి. దర్శకుడు మారుతి క్లాప్ కొట్టగా, మరో దర్శకుడు బుచ్చిబాబు కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకులు వీరశంకర్, సుబ్బు మంగాదేవి, డార్లింగ్ స్వామి తదితరులు పాల్గొన్నారు. ఇది ఒక ప్రేమ, కుటుంబ భావోద్వేగాల నేపథ్యంలో తెరకెక్కబోతున్న చిత్రం అని చిత్ర నిర్వాహకులు చెపుతున్నారు. మే 2వ తేదీ నుండి చిత్రీకరణ ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ సినిమాకి విజయ్ బుల్గానిన్ సంగీతం, సిద్ధం మనోహర్ ఛాయాగ్రహణం అందిస్తున్నారు. రావు రమేష్ ప్రధాన పాత్రలో ఇంకో సినిమా కూడా రేపు ప్రారంభం కానుంది. సందీప్ కిషన్ కథానాయకుడు, నక్కిన త్రినాథ రావు, దర్శకుడు. రాజేష్ దండా నిర్మాత, ఏకే ఎంటర్ టైనమెంట్స్ అధినేత అనిల్ సుంకర ఈ సినిమాలో భాగస్వామ్యం.

# మహేశబాబుతో సన్ రైజర్స్ ప్లేయర్స్



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్‌బాబు ప్రస్తుతం స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి డైరెక్షన్‌లో చేస్తున్న గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29 పనుల్లో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. త్వరలోనే ఈ మూవీ ప్రొడక్షన్ పనులు షురూ కాబోతున్నాయి. కాగా మహేశ్‌బాబుకు సెలబ్రిటీ ఫ్యాన్ ఫాలోయింగ్ కూడా ఎక్కువేనని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ సెలబ్రిటీల్లో చాలా మంది క్రికెటర్లు కూడా ఉంటారు. మహేశ్ బాబు టైం దొరికితే ఎక్కువగా యాడ్ షూట్‌ల కోసం టైం కేటాయిస్తుంటాడు. నయా యాడ్ షూట్‌లో పాల్గొన్న సందర్భంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ క్రికెటర్లు మహేశ్ బాబును కలిశారు. ప్రస్తుతం సన్ రైజర్స్ తరపున (ఐపీఎల్ 2024) ఆడుతున్న ఆస్ట్రేలియన్ క్రికెటర్ పాట్ కమిన్స్ సూపర్ స్టార్‌తో కలిసి దిగిన ఫొటోను షేర్ చేసుకున్నాడు. అంతేకాదు మిగితా ఆటగాళ్లు మయాంక్ అగర్వాల్, అభిషేక్ శర్మ, రాహుల్ త్రిపాఠి, నితీశ్ కుమార్ రెడ్డి మహేశ్ బాబుతో సరదాగా చిట్ చాట్ చేశారు. అనంతరం మహేశ్ బాబుతో విడివిడిగా.. గ్రూప్ ఫొటో దిగారు. ఈ ఫొటోలు ప్రస్తుతం మూవీ అండ్ స్పోర్ట్స్ లవర్స్‌ను ఫిదా చేస్తున్నాయి. లాంగ్ హెయిర్‌తో సూపర్ స్టైలిష్‌గా కనిపిస్తున్న మహేశ్‌ను చూసి తెగ మురిసిపోతున్నారు అభిమానులు.

# క్వీన్ ఆఫ్ మాసెస్ వర్సెస్ మాస్ కా దాస్

టాలీవుడ్‌లో ప్రతీ నెలా.. ప్రతీ వారం సినిమాల సందడి ఉంటుందని తెలిసిందే. ఎప్పుటికప్పుడు కొత్త సినిమాలు బాక్సాఫీస్ వద్ద తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు రెడీ అవుతుంటాయి. కొన్నిసార్లు క్రేజీ యాక్టర్ల మధ్య పోటీ నెలకొంటుంది. అలాంటి బాక్సాఫీస్ పోరు ఒకటి త్వరలోనే ఉండబోతుంది. ఇంతకీ ఎవరా యాక్టర్లు అనుకుంటున్నారా..? క్వీన్ ఆఫ్ మాసెస్‌గా పిలుచుకునే కాజల్ అగర్వాల్ మరొకరు మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ కాజల్ అగర్వాల్ (టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం సత్యభామ60గా వస్తోన్న ఈ చిత్రానికి సుమన్ చిక్కాలా దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే సత్యభామ నుంచి లాంఛ్ చేసిన టైటిల్ గ్లింప్స్ వీడియో నెట్టింట చక్కర్లు కొడుతోంది. క్రైం థ్రిల్లర్ జోనర్‌లో




**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com